సకల దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 31, డిసెంబర్ 2023





## వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





8 లో..

# భవిష్యత్ అవరాల దృష్ట్యా నిబద్ధతో అడుగులు వేయాలి

**- బిటిపిఎస్ విద్యుత్ ప్లాంట్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క**





2 లో..

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతో ప్రణాళికా బద్ధంగా ముందుచూపుతో అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా మణుగూరు జూనియర్ కళాశాలకు (11.35) కు చేరుకున్న ఆయన బిటిపిఎస్ విద్యుత్ ప్లాంటును సందర్శించి పరిశీలించారు. అనంతరం విద్యుతాశాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులు పరిశీలిస్తూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే గత ప్రభుత్వం చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా శ్వేతపత్రం విడుదుల చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు, బకాయిలతో విద్యుత్ రంగం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయినట్లు చెప్పారు.

## గ్రామసభల్లో ప్రజలు అందించే ప్రతి ధరఖాస్తుని స్వీకరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



2 లో..

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రజాపాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు అందించే ప్రతి దరఖాస్తుని స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియంక అల తెలిపారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీలోని పాత పాల్వంచ 2వ వార్డు, టేకులపల్లి మండలంలోని ప్రగల్లపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల యొక్క దరఖాస్తులను పరిశీలించారు. జిరాక్స్ దరఖాస్తు తెచ్చినట్లు గమనించిన కలెక్టర్ దరఖాస్తులు ఉచితంగా అందచేస్తున్నామని తెలిపారు. ఇంకా ఏదైనా సమస్య ఉంటే తెల్ల కాగితంపై వ్రాసి ఇవ్వాలని చెప్పారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన పెద్ద గొల్లగూడెం రోడ్డు..

- గుంతలు తీసిన వారిపై చర్యలు తీసుకోవాలి..



3 లో..

## కొత్తగూడెంలో భవ్య అక్షింతలతో పాదయాత్ర

**- రామనామంతో మారుమ్రోగిన పట్టణ వీధులు**

2 లో..

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - అయోధ్యలో జనవరి-27 న రామమందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో అక్షింతలతో భక్తులు పెద్దఎత్తున పాదయాత్ర నిర్వహించారు. శనివారం చుంచుపల్లి మండలపరిధిలోని హనుమాన్ టెంపుల్ నుండి అక్షింతలను పల్లకీలో ఏర్పాటు చేసి భక్తజనంతో ప్రారంభమైన పాదయాత్ర బాబుక్యాంప్, పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ సెంటర్, యంజిరోడ్, గణేష్ టెంపుల్, పాతకొత్తగూడెంల మీదుగా మోర్రేడువాగు వద్ద గల అభయాంజనేయస్వామి దేవాలయం వరకు నిర్వహించారు.



# భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిబద్ధతతో అడుగులు వేయాలి



మనిషి మనుగడకు విద్యుత్తో విడదీయరాని సంబంధం ఏర్పడిందని, లోతుగా అధ్యయనం చేస్తూ సమస్యలను అధిగమించి సమాజానికి మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ, పౌర సమాజ లక్ష్యాలను సాధించడానికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నామని చెప్పారు. పర్యావరణ సమస్య రాకుండా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాల్సి ఉండగా సబ్ క్రిటికల్ సాంకేతికతను వినియోగించడం వల్ల రా మెటీరియల్ ధరలు పెరగడంతో పాటు పర్యావరణ సమస్యలతో భారం పడినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో జరిగిన అంకెలు, సంఖ్యల సమాచారం చాలా ఆందోళన కరంగా ఉన్నట్లు చెప్పారు. మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని, లెక్కలు చూస్తుంటే చాలా ఆందోళనకరంగా, ఆశ్చర్యంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి 7259 కోట్లు రూపాయలు మాత్రమే బకాయిలున్నాయని చెప్పారు. కేవలం తొమ్మిదిన్నర సంవతపరాల్లో విద్యుత్రంగం 81516 కోట్లు రూపాయలు అప్పులు చేశారని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని అప్పులు తెచ్చారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు 28842 కోట్లు వెరసి మొత్తం 1,10,358 కోట్లు అప్పులున్నట్లు చెప్పారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇచ్చామని చెప్పిన లెక్కలు చూస్తుంటే భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టారని చెప్పారు. విద్యుత్ కొనుగోలు కోసం 30406 కోట్లు రూపాయలు వెచ్చించారని, అలాగే సింగరేణికి కట్టాల్సిన విద్యుత్ బకాయిలు 19431 కోట్లు, జెన్కోకు 9743 కోట్లు, మొత్తం విద్యుత్ కొనుగోలు బకాయిలు 59580 ఉన్నట్లు చెప్పారు. పీకల్లోతు అప్పుల్లో ముంచిన రాష్ట్రాన్ని తిరిగి ట్రాక్మీద పెట్టాలంటే లోతుగా అధ్యయనం చేస్తూ ఉన్న సమస్యలను అదిగమిస్తూ ముందుకు పోతూ సమాజానికి మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసం, వనరులను ప్రజలు అభివృద్ధికి వినియోగంచడానికి మనందరం కల్సి కట్టుగా ప్రణాళికా బద్ధంగా చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతకు ముందు విద్యుత్ ప్లాంటు యొక్క నిర్వహణతీరును పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సమావేశంలో విద్యుత్ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలి ముర్తుజా రిజ్వి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి క్రిష్ణభాస్కర్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్నాయక్, మాజి శాసనసభ్యులు పోదెం వీరయ్య, సిఈలు పప్పుల రత్నాకర్, బిచ్చయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో ప్రజలు అందించే ప్రతి ధరఖాస్తుని స్వీకరించాలి

ప్రజాపాలన దరఖాస్తుకు తప్పని సరిగా రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే వచ్చిన ప్రతి దరఖాస్తు రిజిష్టర్లో నమోదు చేస్తున్నామని, దరఖాస్తులు నింపుటలో ఏమైనా సమస్య వస్తే ప్రజాపాలన కార్యక్రమ హెల్ప్ డెస్కులు కానీ, ప్రభుత్వ సిబ్బందిని సంప్రదించాలన్నారు. దరఖాస్తులు జిరాక్స్ తీయడంతో అధికంగా వసూళ్లు చేస్తే జిరాక్స్ కేంద్రం.మూసివేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఈ నెల 31వ తేదీ, జనవరి 1న ప్రభుత్వ సెలవు రోజులని అట్టి రోజుల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరగదని, తిరిగి జనవరి 2వ తేది నుండి 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగమే మీమీ గ్రామాలు, వార్డులల్లో వార్డులలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూతకు సంబంధించిన 5 అంశాల పట్ల దరఖాస్తులు స్వీకరిస్తారని, తీసుకున్న ప్రతి దరఖాస్తుకు రశీదు ఇస్తారని చెప్పారు. దరఖాస్తులు పరిశీలించిన కలెక్టర్ దరఖాస్తులో ఎక్కడైనా ఖాళీలు ఉంటే నింపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దరఖాస్తు అసంపూర్తిగా ఉంటే ఆన్లైన్ ప్రక్రియకు ఇబ్బంది వస్తుందని కాబట్టి ప్రభుత్వ యంత్రాంగం ప్రజల నుండి తీసుకునే ప్రతి దరఖాస్తు నిశిత పరిశీలన చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని, ప్రజలు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్, ప్రభుత్వ సిబ్బంది దృష్టికి తేవాలని చెప్పారు. దళారుల మాటలు నమ్మొద్దని చెప్పారు. ఏదేని సహాయతకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 08744-241950 కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయాలని చెప్పారు. ప్రభుత్వమే ప్రతి ఇంటికి దరఖాస్తులు ఉచితంగా పంపిణీ చేశామని చెప్పారు. అర్హులలైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ. పథకాలు అందించాలన్న లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి ప్రతికుటుంబం నుండి దరఖాస్తులు తీసుకుంటన్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ సమాచారం ప్రజలకు అవగాహన కొరకు టాం టామ్, మైకులు ద్వారా గ్రామాలు, వార్డుల్లో, ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం నిర్వాహణకు గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా షెడ్యూల్ ను ఖరారు చేసి అట్టి షెడ్యూల్ ప్రకారం రెండు షిఫ్టుల్లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లోకి తెస్తూ, వారి సమస్యలను పరిష్కరించడం, అర్హులైన వారందరికీ లబ్ది చేకూర్చడం, ప్రజలకు సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత చేకూర్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం ప్రజాపాలన సభల కోసం విస్తృత స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామసబల వద్ద రద్దీ, తోపులాటలు ఆస్కారం లేకుండా మహిళలు, పురుషులు, దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసి 6 గ్యారంటీల అమలు కోసం ప్రజల నుండి అధికార బృందాలు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు వివరాలను ప్రత్యేక క్రమసంఖ్య కేటాయింపు చేస్తూ రిజిస్టర్ లో నమోదు చేస్తూ, దరఖాస్తుదారులకు రశీదులు అందిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తుల వివరాలను కంప్యూటరీకరణ చేసేందుకు వీలుగా టీమ్ లీడర్లు వాటిని భద్రపరచాలని చెప్పారు. ఉదయం 8 గంటలకే ప్రజాపాలన సభలతో పల్లెలు, వార్డులలో సందడి మొదలయ్యిందని చెప్పారు. ప్రతిచోటా ప్రజలు స్వచ్చందంగా తరలివచ్చి దరఖాస్తులు అందిస్తున్నారని చెప్పారు. ముందుగానే ప్రజలకు దరఖాస్తులను అందచేయడం వల్ల నింపుకుని వస్తున్నారని వచ్చిన తదుపరి అన్ని కాలాలు పరిశీలించాలన్నారు. దరఖాస్తులు ఎలా నింపాలనే అంశంపై అంగన్వాడీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాలు, హెల్ప్డెస్కులు ద్వారా దరఖాస్తు దారులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. సభలు ప్రారంభమైన వెంటనే అధికారులు ప్రజాపాలనపై తయారు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై ప్రజల సౌలభ్యం కోసం అవసరమైన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటుతో పాటు, అధికార యంత్రాంగం పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. దరఖాస్తుల స్వీకరణ, రసీదులు అందజేత, రిజిస్టర్ల నిర్వహణ, వివరాల నమోదు, తాగునీరు, షామియానాలు వంటి వసతులను పరిశీలించి ప్రజల యొక్క స్పందన అడిగి తెలుసుకున్నారు. చిన్న ఇబ్బందులకు కూడా తావు లేకుండా పకడ్బందీగా సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ మధుసూదన్రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పీ సీఈఓ విద్యాలత, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలు...



చుంచుపల్లి, (మేజర్ న్యూస్ )-చుంచుపల్లి బైపాస్ రోడ్ లో AP 20 TY 2339 అనే నెంబర్ కారు అతివేగం తొ 04 UA 7396 ఆటో ది కొట్టిన ఘటన చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలని బైపాస్ రోడ్ లో జరిగింది.సుజాతనగర్ కి చెందిన ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో గాయపడిన వారికీ చికిత్స జరుగుతుంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. చుంచుపల్లి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తగూడెంలో భవ్య అక్షింతలతో పాదయాత్ర




ఈ పాదయాత్రలో పాల్గొన్న భక్తజనం రామనామం కీర్తనలతో పెద్దఎత్తున పాటలు పాడటంతో పాదయాత్ర మార్గం అంతా రామనామ జపంతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి దేవనాథ రామాంజనేయజీయర్ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి-27వ తేదీన అయోధ్యలో రామమందిరమును ప్రారంభించుకునే సందర్భంగా దేశవ్యాప్తంగా రామనామ జపంతో తయారు చేసిన అక్షింతలను ప్రతి గ్రామ, పట్టణ, నగరాల్లో ఊరేగింపుగా పాదయాత్ర భక్తజనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి.రంగాకిరణ్, విశ్వహిందూపరిషత్ పట్టణ అధ్యక్షులు వందనపు శ్రీధర్, ఉపాధ్యక్షులు దారా రమేష్, ఎంవికె.శర్మ, రేగడి విజయలక్ష్మి, సుజాత, భజరంగదళ్ సంయోజక్ ఇష్టబోయిన రాజా, ఆర్ఎస్ఎస్ పిల్లి రాజేశ్వరరావు, రాంచందర్రావు, మధన్రెడ్డి, సుమన్, హిందువాహిని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు




టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారము టేకులపల్లి మండలంలోని గోలియాతండ గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభ లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వము ఆరు గ్యారెంటీ పథకాలను సక్రమంగా అమలు చేస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ నిరోష, మంగీలాల్నాయక్, ఎంపీడీవో వీరబాబు, సిహెచ్ఓ బోడ సీత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మరింత చేరువలో 'ప్రజా పాలన'

**- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు..**
**- మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే..**







**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – పాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా' ప్రజాపాలన' కార్యక్రమాన్ని ప్రారంభించిందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం గ్యారంటీలో అమలకై శ్రీకారం చుట్టిందని, జనవరి 6 వరకు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. గృహలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, వంటి పథకాలలో ఎవరికి ఏది అవసరం ఉందో గుర్తించి వారు తమ దరఖాస్తులను అధికారులకు అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అర్హులైతే న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనకు వచ్చిన మహిళలతో ఎమ్మెల్యే ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు బస్సులో ప్రయాణం చేస్తున్నారా, డబ్బులు తీసుకుంటున్నారా , డబ్బులు లేకుండా టికెట్ ఇస్తున్నారా అని ఎమ్మెల్యే అడగగా..? టికెట్ ఇస్తున్నారు కానీ డబ్బులు తీసుకోవటం లేదని, ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు సంతోషంగా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొందరు మహిళల నుండి దరఖాస్తుల స్వీకరించి, రసీదులు అందజేశారు. గ్రామాల్లోని వృద్ధులు నిరక్షరాశులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కలిపించి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రతి గడపగడపకు ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, బానోత్ భీముడు , వేముల రమణారావు మల్లెల (కోకో కోల) నరసింహారావు, మడివి నాగేంద్రబాబు, మైనార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన పెద్ద గొల్లగూడెం రోడ్డు..

**– గుంతలు తీసిన వారిపై చర్యలు తీసుకోవాలి..**





దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ఓ ప్రైవేట్ మొబైల్ నెట్వర్క్ వారు రోడ్డు పక్కన తీసిన గుంతలు నిర్వాకం వలన రోడ్డు ప్రమాద కరంగా మరి అన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులకు కాళ్ళు, చేతులను పోగొట్టుకొని ఇబ్బందులను ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు పట్టినట్లు వ్యవహరిస్తున్నారని నియోజకవర్గ నాయకుడు సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని పార్కల గండి పెద్ద గొల్లగూడెం మార్గమధ్యలో రోడ్డు పక్కన ఓ మొబైల్ నెట్వర్క్ వారు గుంతలు తీసి పూడ్చకుండా విస్మరించడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రాత్రి సమయాలలో గుంతలలో పడి పలు ప్రమాదాలకు గురి అవుతుంటే సంబంధిత అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని పెద్ద గొల్లగూడెం గ్రామ ప్రజలు, వాహనదారులు ఆగ్రహం తీవ్ర వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పూడ్చకుండా వెళ్లిన నెట్వర్క్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని గుంతలు పూడ్చి వాహనదారులు ప్రమాదాలు బారిన పడకుండా రోడ్డు మూలమలుపులలో ప్రమాదాల సూచికలు బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజల కోరుతున్నారు.

## మచినేనిపేటలో డిసిడిపి కార్యక్రమం



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా అందించే వివిధ రకాల పొదుపు పథకాలను ప్రజలకు మరింత చేరువచేసే లక్ష్యంతో డిసిడిపి వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కొత్తగూడెం సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి తెలియచేసారు. శనివారం మండలపరిధిలోని మాచినేనిపేట బ్రాంచ్ పోస్ట్‌ఆఫీస్‌లో పోస్ట్ ఆఫీస్‌కు సంబంధించిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (డిసిడిపి) నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ
డిసిడిపి లాంటి వివిధ కార్యక్రమాలు కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో గల బ్రాంచ్ ఆఫీస్‌లు, సబ్ ఆఫీస్‌ల పరిధిలో ఏర్పాటు చేయుచున్నట్లు తెలిపారు. మాచినేనిపేట గ్రామంలో గల పెన్షనర్లకు, పెన్షన్ సొమ్ము పోస్ట్‌ఆఫీస్ ద్వారా ఇవ్వబడుతుందన్నారు. కొంత సొమ్మును పోస్ట్ ఆఫీస్ లో గల వివిధ పథకాలలో భద్రపరుచుకోవాలని కోరారు. మారుతున్న కాలంతో పాటుగా పోస్ట్ ఆఫీస్‌లలో కూడా పూర్తి సంకేతిక పరిజ్ఞానంతో ఆన్ లైన్ ద్వారా పోస్టల్ కు సంబంధించిన అన్ని పథకాల యొక్క సేవలు వినియోగించుకోవచ్చు అని తెలియచేసారు. అంతే కాకుండా ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి, మహిళల కోసం ఎంఎస్ఎస్‌సి (మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ ), వీటితో పాటుగా ఎస్‌బి, ఆర్‌డి. పిపిఎఫ్, ఎంఐఎస్, కెవిపి, ఎన్ఎస్‌సి వంటి ఎన్నో పథకాలు ఆకర్షణీయ వడ్డీతో పోస్ట్‌ఆఫీస్‌లో అందు బాటులో ఉన్నాయని అంతే కాకుండా తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ వచ్చే రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు వంటి ఎన్నో భీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని గ్రామ ప్రజలు అందరూ ఈ యొక్క పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పోస్టల్ ఎఎస్‌పి రంజిత్ కుమార్ చౌదరి, గ్రామసర్పంచ్ గిరి, అంగన్వాడీ లలిత, పోస్టల్ మెయిల్ ఓవరషీల్ సత్యనారాయణ, రాజేందర్ నాయక్, సుజాతనగర్ సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని అన్ని బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేటలో జనవరి-2,3 తేదీలలో ప్రజాపాలన గ్రామసభ

**– ఆర్‌సిహెచ్ ఎంపీడీఓ నాగేశ్వరరావు..**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం జనవరి 2, 3 తేదీలలో పట్టణంలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో అధికారులచే నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి ఆర్ సి హెచ్ నాగేశ్వరరావు శనివారం పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రెండు రోజులు పాటు జరిగే గ్రామసభ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజల కోసం ప్రభుత్వ ఏర్పాటు చేసే సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే దరఖాస్తుల కోసం ప్రజలు ఎక్కడికి వెళ్లవలసిన అవసరం లేదని గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటింటికి వచ్చి దరఖాస్తులను అందజేస్తారని తెలిపారు. ఈ దిశలోనే దరఖాస్తులను పూర్తిచేసే క్రమంలో జాగ్రత్తలు వహించాలని దరఖాస్తులలో తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలలో ఏ పథకానికైతే దరఖాస్తు చేసుకుంటున్నారో సరిచూసుకొని దరఖాస్తులను పూర్తిచేయాలని కోరారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులను చేసుకోవాలని కోరారు. గ్రామ సభకు వచ్చేవారు దరఖాస్తులను నింపుకొని దరఖాస్తు తో పాటు ఇంటి యజమాని పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్‌కార్డు, తప్పకుండా వెంట తీసుకురావాలని, దరఖాస్తులు చేసుకున్న వారికి అధికారకంగా రసీదులు వెంటనే ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఉదయం 8 గంటలకు మొదలయ్యే గ్రామసభ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు.

## ప్రజా పాలన పథకాల అమలుతో ప్రభుత్వ పాలన జనరంజకం కావాలి

**– 10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ద్వారా పథకాల మంజూరు అమలుతో ప్రజాపాలన జన రంజకం కావాలని 10వ వార్డ్ కౌన్సిలర్ మునుగడప పద్మ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. శనివారం వార్డులో జరిగిన ప్రజాపాలనలో భాగంగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులు పారదర్శకంగా పరిశీలన చేసి, నిజమైన లబ్ధిదారులకు పథకాలను మంజూరు చేసినప్పుడు ప్రభుత్వ పాలన జనరంజకంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం టీం లీడర్ ఆర్ ఐ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు జవాబుదారుతనంగా దరఖాస్తు నెంబరు కేటాయించి, రసీదు ఇవ్వటం జరుగుతుందని, ప్రజలందరూ దరఖాస్తుల సమయంలో అధికారులకు సహకరించి ప్రజా పాలన ద్వారా నిజమైన లబ్ధిదారులు లబ్ధి పొందాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్స్ జి.కృష్ణ, సుజిత, బిల్ కలెక్టర్స్ శేషుకుమార్, రాజేశ్వరరావు, ఇస్లావత్ మౌలాలి, కుమార్, అంగన్వాడి టీచర్ సరోజ, నీలవేణి, షానాజ్ బేగం, ఆర్పీలు కవిత, జానకి, మున్సిపల్ వర్కర్స్ ప్రభుదాస్, సందీప్, శాంత, భాష, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశావర్కర్ రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయనికై లోక్ అదాలత్



– జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రస్తుత సమాజంలో రాజమార్గమే మార్గదర్శకమని సత్వర న్యాయం కొరకై లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు. ఇటువంటి రాజీమార్గంలో నడిచినవారే సమాజానికి మార్గదర్శకులని వారు అభినందనీయులన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నం కావడంతో కుటుంబంలో కలతలు పెరిగాయని అన్నారు. చిన్న చిన్న గొడవలు మరియు క్షణికావేశంలో చేసిన నేరాలతో కోర్టు



చుట్టు తిరుగుతూ విలువైన కాలం, డబ్బు వృధా అవుతుందని, కక్షిదారులు ఒక్క అడుగు రాజీ మార్గం దిశగా ప్రయత్నం చేస్తే ప్రతివాదులు రెండు అడుగులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఎస్బిఐ బ్యాంక్ వారి సహకారంతో కక్షిదారులకు పులిహార, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, పీపీ రాధాకృష్ణమూర్తి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.రమేష్, జనరల్ సెక్రెటరీ ఆర్.రామారావు, జాయింట్ సెక్రెటరీ కాసాని రమేష్, ఏజీపీ బాబురావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తంరావు, బ్యాంక్ అధికారులు పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పగడాల సరోజిని దశదిన కర్మలకు హాజరైన మడత



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు లోకల్‌న్యూస్ పగడాల చందు మాతృమూర్తి పగడాల సరోజినీ దశదినకర్మకు ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ శనివారం హాజరయ్యారు. దివంగత సరోజిని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, గుత్తేదారు రవి శంకర్, పగడాల చందు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో సివిల్ ప్రొసీజర్ కోడ్ అమలు చేయాలి



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలకు సివిల్ ప్రొసీజర్ కోడ్ అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ రూల్స్ రద్దు చేయాలని, గిరిజన ప్రాంతాలకు కూడా వర్తించే విధంగా సివిల్ కోర్టుల పరిధిని విస్తరింప చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్ డిమాండ్ చేశారు. ఏజెన్సీ కోర్టుల్లో న్యాయవాదులు అనేక సమద్యలు ఎదుర్కొంటున్నారని, పశ్చిమ బెంగాల్, హౌరా జిల్లాలో జరుగుతున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ 14వ జాతీయ మహాసభల చర్చల్లో ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తరపున మక్కడ్ ప్రసంగించారు. ఐలు జాతీయ కార్యదర్శి ప్రవేశ పెట్టిన నివేదిక పై తెలంగాణ ప్రతినిధుల చర్చల వివరాలను ఆయన మహాసభకు తెలియచేశారు. ఐలు అభివృద్ధికి పలు సూచనలు చేస్తూ యువ న్యాయవాదుల, మహిళా న్యాయవాదుల సమస్యలపై కృషి చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఈ మహాసభల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి జె.శివరాంప్రసాద్, ఎం.వి.ప్రసాదరావు, పి.కిషన్ రావు ప్రతినిధులుగా హాజరయ్యారు. కొల్లి సత్యనారాయణ, సుంకర రాజేంద్ర ప్రసాద్, చమ్కీ రాజ్ అధ్యక్షవర్గంగా 3 రోజులపాటు జరిగిన ఈ మహాసభల్లో ఐలు జాతీయ అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యులు, బికాస్ రంజన్ భట్టాచార్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైభవపేతంగా అయోధ్య రామ మందిర అక్షింతల శోభాయాత్ర

– భారీగా పాల్గొన్న మహిళా భక్తులు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – జనవరి 22న అయోధ్యలో జరిగే రామమందిర ప్రారంభ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శనివారం స్థానిక జగదాంబ సెంటర్ లోని శ్రీరామ మందిరం నుండి 500 మంది మహిళ భక్తులు ప్రదర్శనగా అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర పట్టణంలోని కూరగాయల మార్కెట్, ఆమ్ బజార్, పటేల్ చౌక్, పొట్టి శ్రీరాములు చౌక్‌ల మీదుగా బాలాజీ రామ్‌మందిర్ రాందేవ్ బాబా ఆలయం వరకు సాగింది. ప్రదర్శకులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేయడం భక్తజనులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. మండలంలోని అన్ని గ్రామాల నుండి గడపగడపకు సేకరించిన అక్షంతలను తలపై పెట్టుకుని ప్రదర్శనలో పాల్గొన్న భక్తులు చూపరుల మనసులను ఆకట్టుకున్నారు. ఇల్లందు మండలంలోని 142 గ్రామాల్లో సుమారు 1100 మంది కార్యకర్తలు జనవరి 1 నుండి 15వ తేదీ వరకు ఈ అక్షంతలను పంపిణీ చేయులక్ష్యంతో అయోధ్య దేవాలయం చిత్రపటం ఆహ్వాన పత్రం బాధ్యతలకు అందజేస్తామని తెలిపారు. శ్రీరామ జన్మభూమి గాయత్రి పరివార్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ తోపాటు అనేక ధార్మిక సంస్థలు తమ సేవలు అందిస్తున్నాయని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర మండల సమితి సమన్వయ కార్యకర్త బొద్దుల రాజేశ్వరరావు, సహాయ సమన్వయ కార్యకర్త రాములోనియా, కార్యకర్తలు సంతోష్ శర్మ, వాసుదేవరావు, జయప్రకాష్, గురుకుల బాలకృష్ణ, మహిళా కార్యకర్తలు రచన ఖండేల్వాల్, మీనాకుమారి, లాహొటి బసంతి లాహొటి, పార్వతి జవాన్, రేణుక తివారి, కొల్లి సుజాతరెడ్డిలు తెలిపారు.



## విద్యార్థులను కళా నైపుణ్యంతో పాటు సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలి

– జెసికెఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.వెంకటముత్యం



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యార్థుల్లో కళాభివృద్ధితో పాటు సత్ప్రవర్తన, సంస్కారం, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని జనచైతన్య కళాకారుల సంక్షేమ సంఘం (జెసికెఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.వెంకటముత్యం తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పాతకొత్తగూడెం బూడిదగడ్డలో హెచ్ఎం తారాచంద్ ఆధ్వర్యంలో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తారాచంద్ మాట్లాడుతూ వెంకటముత్యం పాడిన పాటలు మాట్లాడిన మాటలు జనరల్ సెక్రెటరీ ఆర్.క్రాంతికుమార్ (సృష్టి యాడ్స్)వేణువుతో పాడిన పాటలు ఈనాటి, రాబోయే భావిభారత పౌరులకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ కార్యక్రమము పట్ల సంతోషం వ్యక్తపరిచారు. అదేవిధంగా విద్యార్థులలో అన్ని రంగాలలో సృజనాత్మకత పెంపొందిస్తుందని జెసికెఎస్ఎస్‌ని అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇలాంటి కార్యక్రమాలు వారం వారం నిర్వహించటం చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని సంఘ అధ్యక్షులు వారిని,వారి బృందాన్ని అభినందించారు. విద్యార్థులను మంచి నాయకత్వ లక్షణాలు కలిగే విధంగా తీర్చిదిద్దడంలో ఈ సంఘం యొక్క కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు చాలామంది పిల్లలతో పాటలు పాడిస్తూ చక్కని సూచనలు ఇస్తూ విద్యార్థులు ఎంతగానో వెంకట ముత్యం, క్రాంతికుమార్ ప్రోత్సహించారని తెలిపారు. విద్యార్థులు ఎంతగానో ఆనందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.



## నేషనల్ కౌన్సిల్ సమావేశంలో టి యన్ జి ఓ నాయకులు

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్ )– ఆల్ ఇండియా కౌన్సిల్ సమావేశం కోలకతా లో జరిగిన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం తరుపున టి ఎన్ జి వో అధ్యక్షులు అమరనేని రామారావు అద్వర్యములో పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ రద్దు,ఆదాయ పన్ను పెంపు ఔట్ సోర్సింగ్ విధానం క్రమ బద్ధికరణ చేయటం అంశ ముల పై తీర్మానం చేశారు. ఈ సదస్సులోటి ఎన్ జి వో ప్రధాన కార్యదర్శి మారెం జగదీశ్వర రావుకి అఖిల భారత సమైక్య ఉపాధ్యక్షులుగా ఏకగ్రవంగా ఎన్నుకున్నందున టి ఎన్ జి వో పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశములో అధ్యక్షులు అమర నేని రామారావు, కేంద్ర సంఘ కార్యదర్శి జి.వీరబాబు, జాయింట్ సెక్రెటరీ జి.ఉష, తాలూకా అధ్యక్షులు యం విజయ లక్ష్మి,, డెక్క నరసింహ రావు, జే.సోమయ్య,,యం ఉష, రాణి కళ్యాణి, శైలజ, శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త సంవత్సర వేడుకలకు ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ..

### -కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి

### -ఎస్సై రమేష్ కుమార్....




కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..... నూతన సంవత్సర వేడుకలకు ప్రజలకు ఇబ్బంది పెట్టేలా ఉండకూడదని కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, ఎస్సై రమేష్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం అన్ని ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్, డ్రంక్ అం డ్ డ్రైవ్, తనిఖీలు ఉంటాయన్నారు. ఎవరైనా మహిళల పట్ల అస భ్యంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. 31వ తేదీ రాత్రి నిర్ణీత సమయంలోనే మద్యం దుకాణాలు, దాబాలు హోటల్లు, మూ సివేయాలన్నారు.యువకులు రోడ్లపై ప్రభుత్వ పాఠశాలలోనూ ప్రభు త్వ భవనాల్లోనూ, మద్యం సేవించి కేకులు కట్ చేయడం నిషేధం చబడినవి. డీజే లు, బైకులకు సైలెన్సర్ తీసి బైకులు నడపడం ఎక్కువ సౌండ్తో చేసే వాహనాలపై యువకులు తిరగడం ప్రజలను భయభ్రాం తులను గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## అక్రమ కట్టడాలపై కొరడా ఝులిపించిన జిల్లాకలెక్టర్ వి.పి గౌతమ్




ఖమ్మం, (సూర్య బ్యూరో) ప్రభుత్వము అభ్యంతరం లేని ప్రభుత్వ భూములను క్రమబ ద్ధీకరిం చడానికి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల 59 ప్రకారం, ఖమ్మం నగర నివాసి పగడాల శ్రీ విద్య, భర్త నాగరాజు ఖమ్మంలోని ఎన్ఎస్పి క్యాంప్ లోని రామాలయానికి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 92 లో గల (ఇంటి. నెం. 11-11-20/6 లో) 415 చదరపు గజాల స్థలం క్రమబద్ధీకరించడం కోసం మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగినది. క్షేత్ర స్థాయి విచారణ సందర్భంగా విచారణ అధికారి, క్షేత్ర స్థాయిలో స్థలాన్ని సందర్శించి విచారించడం జరిగినది. విచారణ సమయంలో దరఖాస్తుదారు 2013లో జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డు, 2012 రేషన్ కార్డు, 2012 పాస్పోర్టును చూపించారు. ఇవన్నీ పైన పేర్కొన్న ఇంటి చిరునామాలో అంటే 11-11-20/6లో జారీ చేయబడివున్నాయి. సదరు స్థలంలో రెండు గదులు, ఒక హాలుతో టిన్ షెడ్ ను చూపించడం జరిగింది. పైన పేర్కొన్న రుజువులు, విచారణ ఆధారంగా, ప్రభుత్వ జీవో 59 కింద అభ్యంతరం లేని స్థలాన్ని క్రమబద్ధీకరించడానికి ఇది సిఫారసు చేయబడినది. తదనుగుణంగా, మార్కెట్ విలువను దరఖాస్తుదారు నుండి వసూలు చేసి అట్టి స్థలమును క్రమబద్ధీకరించడం జరిగింది. విషయం ఇలా ఉండగా, పైన చూపిన ఆస్తి, ఖమ్మం నగర నివాసి పగడాల శ్రీ విద్య, భర్త నాగరాజుకు సంబంధించినది కాదని ఫిర్యాదు అందింది. తదుపరి, ఈ ఫిర్యాదుపై మున్సిపల్, రెవెన్యూ అధికారులు జరిపిన విచారణలో, సదరు ఇంటి నెంబర్ 11-11-20/6 నిజానికి సర్వే నెంబర్ 93లో ఉంది కానీ, సర్వే నెంబర్ 92లో లేదు. ఆ ఇంటి నెంబర్ తో ఉన్న ఇంటిని పదేళ్ల క్రితమే కూల్చి వేయడం జరిగింది. ఇప్పుడు, రామాలయానికి ఆనుకుని ఉన్న షెడ్కు, ఆ ఇంటి నెంబర్ 11-11-20/6 ను పెయింట్ వేశారు. వాస్తవానికి, వారు అందులో నివాసం ఉండరు. ఈ విషయంలో, విచారణ అధికారిని తప్పుదోవ పట్టించడం ద్వారా వేరే ఆస్తిని చూపి పైన పేర్కొన్న ఇంటి నంబర్తో ఆమె పేర రిజిస్టర్ చేయించుకుని అక్రమముగా క్రమబద్ధీకరణ చేయించుకున్నారు. తదుపరి తాజా విచారణ నివేదిక ఆధారంగా, ఖమ్మం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం శనివారం రిజిస్ట్రేషన్ను రద్దు చేసి, రామాలయానికి ఆనుకుని అక్రమంగా నిర్మించిన టిన్షెడ్ను కూల్చివేయడం జరిగింది. అలాగే విలువైన 415 గజాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రక్షణ కొరకు తగు చర్యలు చేపట్టడం జరిగిందని ఖమ్మం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజల వద్దకే పాలన ప్రభుత్వం సదుద్దేశం

**- 217 గ్రామ పంచాయతీలలో 60 వేలకు పైగా దరఖాస్తుల స్వీకరణ**

**- ఆధార్ లో సవరణల అవసరం లేదు, ఆధార్ జిరాక్స్ జతపరిస్తేచాలు**

**-దరఖాస్తుదారుడు తప్పనిసరిగా రశీదు పొందాలి , -ఇంటి స్థలం ఉన్న, లేకున్న ఇందిరమ్మ ఇంటి కోసం అప్లై చేసుకోవచ్చు**

**-పెన్షన్ వస్తున్న వారు మళ్ళీ అప్లై చేయవలసిన అవసరం లేదు,-ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి. పి గౌతం**





మధిర :సూర్య (మేజర్ న్యూస్) ప్రజాపాలన కార్యక్రమంలో చేపడుతున్న సభలలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం మధిర పట్టణంలోని 6వ వార్డు మడుపల్లి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల వద్దకే పాలనను తేవాలని సదుద్దేశంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 217 గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, 60 వేలకు పైగా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అర్హులైన లబ్దిదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలన్నారు.ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గం?ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గం?ల నుండి సాయంత్రం 6 గం?ల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరచాలని, దరఖాస్తుదా రునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. రశీదును జాగ్రత్తగా భద్రపరచాలని ఆయన అన్నారు. ఆధార్ లో సవరణల అవసరం లేదని, తమ వద్ద ఉన్న ఆధార్ జిరాక్స్ మాత్రమే జతపర్చాలన్నారు. కుటుంబానికి ఒక దరఖాస్తు చాలని, కుటుంబ సభ్యులు ఏ పథక లబ్ది కావాలో అది పూరించాలని ఆయన తెలిపారు. పెన్షన్ వస్తున్న వారు మళ్ళీ నింపడానికి అవసరం లేదని, ప్రభుత్వం పెన్షన్ పెంచినప్పుడు ఆటోమేటిక్ గా మీకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. అర్హత ఉండి, పెన్షన్ రానివారు, చేయూత పథకం క్రింద అప్లై చేయాలని ఆయన అన్నారు. ఇంటి స్థలం ఉన్న, లేని వారు ఇందిరమ్మ ఇంటి కోసం అప్లై చేయాలని ఆయన తెలిపారు. రైతు భరోసాలో సాదాబైనామా లో భూమి ఉన్నవారు సర్వే నెంబర్, రెవిన్యూ శివారు, విస్తీర్ణం పొందుపర్చాలన్నారు. ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో సందేహాలు నివృత్తి కొరకు సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, మునిసిపల్ కమీషనర్ రమాదేవి, వార్డ్ కౌన్సిలర్ వరలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్




ఖమ్మం, (సూర్య బ్యూరో) పల్లె దవాఖానాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామంలోని పల్లె దవాఖానాని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో దవాఖానకు ఏఎన్ఎం రోజు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం తో పాటు నర్స్ ను కేటాయించినట్లు, నర్స్ వస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. బి.పి., షుగర్ లకు మందులు ఇస్తున్నది గ్రామస్తులను అడిగారు. పల్లె దవాఖానలో కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మధిరలో ఆసుపత్రికి నూతన భవనం నిర్మిస్తున్నట్లు పనులు చివరి దశలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మధిర ఆసుపత్రిలో అదనపు వైద్యులను కేటాయించామన్నారు.అంతకుముందు కలెక్టర్, గ్రామంలోని సురక్షిత త్రాగునీటి సరఫరా కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం నిర్మాణం ఎప్పుడు జరిగింది, నీటి వనరులు, ఎన్ని గ్రామాలకు నీటి సరఫరా జరిగేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పేట చెరువును క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించారు. చెరువులో ఇంటెక్ వెల్ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి ఎర్రుపాలెం మండల అభివృద్ధి అధికారి కార్యాలయానికి వెళ్ళి, ప్రజాపాలన దరఖాస్తుల భద్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభం రోజు గురువారం, రెండో రోజు శుక్రవారం, మూడో రోజు శనివారం మండలానికి సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చింది, రిజిస్టర్లతో సహా భద్రపరచిన వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ తో దరఖాస్తులు, నమోదు రిజిస్టర్ తో సహా టీమ్ లీడర్ ద్వారానే తీసుకోవాలని, తీసుకున్న దరఖాస్తులను, నమోదు రిజిస్టర్ తో సరిచూసుకొని, రశీదు ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఎస్ఇ సదాశివకుమార్, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జెడ్పి సిఇఒ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహార్, ఎర్రుపాలెం ఎంపిడివో శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# పారదర్శక పాలన అందిస్తున్న కాంగ్రెస్

## -నియంతృత్వం నుండి ప్రజలకు విముక్తి
## -హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 30) తెలంగాణ ప్రజలకు నియంతృత్వం నుండి విముక్తి లభించిందని,కాంగ్రెస్ పారదర్శక పాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు.శనివారం సింగరేణిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకత లోపించటం, జవాబుదారతనం లోపించటంతో ప్రజలలో బీఆర్ఎస్‌పై పూర్తి వ్యతిరేకత వచ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంది ప్రజాపాలన అని అందరికి సమానావకాశాలు ఇస్తుందన్నారు. ఎన్నికల హామీల్కెన 6 గ్యారంటీల అమలు దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కర ప్రజాపాలన అభయహస్తంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హుల ఎంపిక ఎలాంటి అపోహాలు లేకుండా పారదర్శకరంగా గ్రామసభలలో జరుగుతుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ నాయకత్వంలో కారేపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించ టానికి కృషి చేద్దామన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా కబీర్, భూక్యా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని పెద్దబీరవల్లి గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన వేల్పుల శ్రీను ద్విచక్ర వాహనం పై బోనకల్ వైపుకు వస్తుండగా కాలువ వద్ద ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి కింద పడటంతో గాయాలయ్యాయి. 108 సిబ్బంది కోట బాను సహన్, చక్రవర్తి ప్రథమ చికిత్స చేసి ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## "వృద్ధులకు" సరి అయిన వసతులు కలిపిస్తేచివరి ఘడియల్లో ఆనందంగా గడుపుతారు

### - పెనుగొండ ఉపేందర్ రావు



**వైరాసూర్యమేజర్ న్యూస్::**

దాతలు సహకరించి అవసరాలకు అనుగుణంగా వృద్ధాశ్రమాల్లో వసతులు కల్పించినట్లయితే వృద్ధా శ్రమాల్లో ఉండేటువంటి వృద్ధులు ఆరోగ్యంగా ఆనందంగా తమ జీవితపు చివరి ఘడియలు సంతోషంగా గడుపుతారని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన వృద్ధాశ్రమం నందు నూతనంగా నిర్మించిన షెడ్డు నందు కావలసిన వసతులు కల్పించడంలో భాగంగా ఏలూరి సాంబశివరావు ,శాంతా గార్ల దాతృత్వంతో ఫ్యాన్లు అందిస్తూ ఆయన మాట్లాడినారు అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు కట్ల సురేష్, ఆశ్రమ నిర్వాహకులు విజయ, లక్ష్మి, నరసింహారావు వృద్ధులు పాల్గొనినారు.

# ఆరెగూడెం పాఠశాలలో హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం

## -మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది
## -ఓక్రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ విద్యార్థిని యామిని



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని మామిళ్ల యామిని అన్నారు. గచ్చిబౌలి లోని ఓక్రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్ విద్యార్థిని యామిని ఆధ్వర్యంలో హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం ను నిర్వహించారు.ప్రాజెక్ట్ వర్క్ లో భాగంగా నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాల లో అవేర్ నెస్ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతీ వీధిలో పది మంది ఉన్న చోట్ల విద్యార్థులు ప్రచారం చేయాలని సూచించారు.వారిలో చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో కరోనా లాంటి వైరస్ లను తరిమికొట్టాలంటే ఆరోగ్యం గా ఉండాలని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో ప్రతీ విద్యార్థి భాగస్వామ్యులుకావాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శానిటైజర్ మాస్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యుల డైరెక్టర్ మామిళ్ళ హనుమంతరావు, ప్రిన్సిపాల్ బి లక్ష్మయ్య, ఫ్యాక్టరీ కుర్రి నాగరాజు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ నాగర్జున వెంకట్ నారాయణ,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మినేనిపాలెం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



**చింతకాని డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**

మండలం పరిధిలోని తిమ్మినేని పాలెం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ అబా కార్డ్ జనరేషన్, ఎన్సీడీ స్క్రీనింగ్, సికిల్ సెల్ అనీమియా, టిబి ముక్త్ భారత్ ముక్త్ ,భారత్ ప్రోగ్రామ్స్ గురించి అవగాహన కల్పించారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్మాలపాటి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి రేణుక, ఉప సర్పంచ్ నరేష్ బాబు,పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ సుప్రియ, ఏఎన్ఎం పి.రేణుక, ఆశ కార్యకర్తలు మర్రి మంజుల, కొమ్ము లక్ష్మి,రాణి అంగన్వాడీ టీచర్లు అరుణ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కౌలు రైతు మృతి

## - మిరప పంట పాడవడంతో మనోవేదన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మండాలపాడు గ్రామంలో గుండెపోటుతో కౌలు రైతు మృతి చెందాడు. పెనుబల్లి మండలం మండలపాడు గ్రామానికి చెందిన ఒరుగంటి మాధవరావు(40) అనే కౌలు రైతు శుక్రవారం మిరప చేను వద్దకు వెళ్లి ఇంటికి వచ్చిన తర్వాత రాత్రి రెండు గంటల సమయంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు సత్తుపల్లి ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తెకు వివాహని సంబంధం మాట్లాడుకున్నారు. మృతుడు మాధవరావు నాలుగు ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని అందిన చోట అప్పు చేసి మిరప పంట వేశాడు. మిరప పంట చేతికి రాకుండా పూర్తిగా నాశనం అయిందని అప్పుల బాధ, మరో ప్రక్క కుమార్తె వివాహం ఎలా చేయాలోనని గత పది రోజులుగా తనకు చెప్పుకొని మదనపడిపోయాడని ఆ బాధలోనే గుండెపోటుకు గురై మృతి చెందాడని భార్య కృష్ణవేణి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వాపోయింది. కుటుంబ పెద్ద అకస్మాత్తుగా మరణించడంతో దిక్కు తోచని స్థితిలో మృతుడి భార్య పిల్లలు రోధనలు స్థానికులను కలచివేసింది. ప్రభుత్వం మాధవరావు కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు,పలువురు స్థానికులు కోరుతున్నారు.

# ఐదో వార్డ్ లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ

### ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది మాదినేని సునీత

వైరాసూర్యమేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమంలో భాగంగా శనివారము మున్సిపాలిటీ పరిధిలో గల ఐదో వార్డు నందు ప్రజా పరిపాలన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు దరఖాస్తులకు ప్రజల క్యూ కట్టారు. అధికారులు ముందుకు ఏర్పాట్లను వేరువేరుగా పురుషులకు మహిళలకు ఏర్పాటు చేశారు దరఖాస్తుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగానే టెంట్లు వేసి మంచినీటి సౌకర్యం కల్పించారు ఈ సందర్భంగా ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొని ప్రజా పరిపాలన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట తీసుకున్న ఆరు గ్యారెంటీలు హామీలకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రశాంతంగా కొనసాగిందని తెలిపారు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6:00 వరకు దరఖాస్తు స్వీకరించారు అని తెలిపారు ఐదో వార్డ్ లో దరఖాస్తుదారులకు




ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారం అందించటం పూర్తి చేసే విధానం తెలపడంతో ప్రజలు తమ వివరాలను నింపి అవసరమైన పత్రాలు జిరాక్స్ ను మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేశారు దరఖాస్తు తీసుకున్న స్థానిక అధికారులు రసీదులను దరఖాస్తు దారులకు అందజేసి రికార్డు పుస్తకంలో సంతకం తీసుకుంటున్నారని సునీత తెలిపారు కార్యాలయంలో100% శాతం మంది దరఖాస్తుల చేసుకునే విధంగా మున్సిపల్ కమిషనర్ కరుణాకర్ రెడ్డి పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు అని తెలిపారు దరఖాస్తు ఫారాలు తీసుకున్న కుటుంబాలను ఏమైనా కారణాలతో హాజరు కాకపోతే ఆరో తేదీ లోపు సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వవచ్చునని సునీత తెలిపారు ఎక్కువమంది గృహజ్యోతి మహాలక్ష్మి రైతు భరోసా చేయూత ఇందిర ఇండ్ల కోసం మహిళ లు కోసం దరఖాస్తు చేశారని ఆమె తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆమె తెలిపారు . మున్సిపల్ ఆఫీసులో అంగన్వాడి సూపర్వైజర్లు ఉపాధ్యాయులు మునిసిపల్ సిబ్బంది పాల్గొని దరఖాస్తులు నింపటం పూర్తి చేసిన దరఖాస్తులను తీసుకోవడం రసీదులు ఇవ్వడం తదితర విధులు నిర్వహించారని తెలిపారు. హెల్త్ క్యాంప్ కూడా ఏర్పాటు చేశారని సునీత తెలిపారు ఐదో వార్డు పరిధిలో ఉన్న మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మున్సిపల్ కమిషనర్ కరుణాకర్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ ఎంఈఓ వెంకటేశ్వర్లు వివిధ హెూదాలో ఉన్న అధికారులు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వ గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని బోడియాతండా గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బోడియాతండా కాంగ్రెస్ పార్టీ నాయకులు గత పది ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు నాయకులు కలిసి పాపాన్ని మూట కట్టుకున్నారు అని బోడ వీరు నాయక్ అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం బోడియాతండా గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి వీరు హాజరయ్యారు. ఆయనతో పాటు తదితరులకు గ్రామస్తులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గున్నారు . అనంతరం ప్రజల నుండి దరఖాస్తులకు సహకరించి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీ దరఖాస్తు స్వీకరణను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ప్రజల ప్రభుత్వం అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం అని ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం అని అన్నారు. అర్హత



ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చునీ, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాకుండా ఉంటే బాగుండని బీఆర్ఎస్ అనుకుంటోందనీ, తొమ్మిదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వని ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదనీ విమర్శించారు. పేదలకు పంచిన భూములను గత ప్రభుత్వం లాక్కుందని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నిరుపేదలకు భూములు అసైన్ చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వాటిని అమ్ముకున్నారని ఆరోపించారు. గ్యారెంటీ స్కీమ్ అమలు కోసం ప్రతి గ్రామంలో కౌంటర్ ఉంటుందనీ అన్నారు. జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారనీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీరు నాయక్ సూచించారు. అయన మాట్లాడుతూ గత పాలకుల మాదిరి మా పార్టీలోకి వస్తేనే ఇల్లు, పెన్షన్ ఇస్తామనేది ఉండదని ఎన్నికలు అయిపోయాక రాజకీయాలు ఉండవని ప్రజలు అందరూ ప్రభుత్వానికి హక్కుదారులని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) నగరం లోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొన్ని గంటల్లో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతుండగా రాబోయే సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు డ్యాన్సులతో, పాటలతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, కొత్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకోవాలని, ఇంకా మంచి అలవాట్లు అలవర్చుకుని, అవధులులేని ఉత్సాహంతో ముందుకు సాగాలని, మీ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సంతోషపరిచే విధంగా ఉండాలని తెలియజేసారు. గత సంవత్సరం అనుభవాల స్ఫూర్తితో, ఈ సంవత్సరం మరెన్నో విజయాలను సాధించి, మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని విద్యార్థులకు సందేశాన్నిస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ, పాత సంవత్సరంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని, పాత సంవత్సరంలో నేర్చుకొ నిన మంచి సంగతులను కొత్త సంవత్సరంలో నేర్చుకొని ముందుకు సాగాలని, మీ కలలన్ని నెరవేరాలని, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలియజేస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి చిన్నారులకు పంచారు. హేపీ న్యూ ఇయర్, గుడ్ బై ఓల్డ్ ఇయర్ అంటూ నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం. ప్రసన్నరావు ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## ముందస్తు నూతన సంవత్సర వేడుకలు




**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:)**

మండల పరిధిలోని పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సరం వేడుకలు జరిపారు. ఏన్కూర్ హై స్కూల్, బాలికొన్నతో పాఠశాల లతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. బిఆర్ పురం హైస్కూల్లో 2024 ను ముగ్గులతో వేసి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి కేక్ కట్ చేశారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం విద్యార్థులు పాటలు పాడి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పొట్ట రామారావు, పీఈటి వీరయ్య , ఉపాధ్యాయులు అనురాధ, భారతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా స్థావరాల పై ఎక్సైజ్ శాఖ దాడులు

**కల్లూరు డిసెంబర్30(సూర్య న్యూస్):**




సత్తుపల్లి అబ్కారీ సి ఐ ఆదేశాలమేరకు అబ్కారీ ఎస్సై యం. వెంకటేష్ ఆధ్వర్యంలో మండల పరిధిలో బత్తులపల్లి, కొత్త బొడిమల్లే , వచ్యనాయక్ తండా, హనుమ తండా గ్రామాలలో రైడ్స్ నిర్వహించగా కొత్తబొడిమల్లే గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్న రమణి అనే మహిళ పై కేసు నమోదు చేయటం జరిగింది. గుడుంబా తయారు చేస్తున్న వారి పై కేసులు నమోదు చేసిన పిదప కల్లూరు తహసీల్దార్ ముందు ప్రవేశ పెట్టి బైండ్ ఓవర్ చేస్తామని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ దాడుల్లో అబ్కారీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో రమాదేవి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన సభలు మూడో రోజు శనివారం మండలంలోనీ మండలంలోని కిష్టాపురం, పోచారం, నర్సింహులగూడెం, మల్లేపల్లి, గోరీలపాడుతండాల్లో విజయవంతంగా జరిగాయి. అధికారులు ప్రజల నుంచి ఆరు గ్యారెంటీల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరించారు, పలు గ్రామాల్లో సరిపడ దరఖాస్తులు ఫారాలు అందక ప్రజలు ఇబ్బంది పడ్డారు, ప్రతి ఇంటికి దరఖాస్తు ఫారాలు ముందుగానే అందజేశామని, వాటిని కొందరు వెంట తెచ్చుకోనందున సమస్య ఏర్పడిందని అధికారులు చెప్పారు, అందరికీ దరఖాస్తు ఫారాలు అందజేశామని, జనవరి ఆరో తేదీ వరకు పంచాయతీ కార్యదర్శికి, ఆతర్వాత మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రామచంద్రరావు, ఏఈలు రంజిత్ రెడ్డి,వెంకన్న, గ్రేస్ సృజన, ఏఓ వాణి,ఆయా గ్రామాల సర్పంచ్ లు పందిరి పద్మ, భూక్యా రాణి, రామసహాయం శశికళ, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు భూక్యా స్వాతి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# యస్.బి.ఐ.టి. లో ఘనంగా నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కళాశాల ఛైర్మన్ కృష్ణ



**ఖమ్మం సూర్య బ్యూరో** ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో జరిగిన సంఘటనలను, అనుభవాలను జ్ఞాపకంగా చేసుకొని ముందుకు సాగాలని, నేర్చుకున్న అనుభవంతో ఈ సంవత్సరము భవిష్యత్తులోని సమస్యలకు సమాధానాలను వె తకాలని, ప్రతి విద్యార్థి నిత్య పరిశోధకుడిగా ముందుకు సాగి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు. గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కుడా ఆయుఆరోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో ఏమి అవ్వాలనుకుంటుంన్నారో నేడే నిర్ణయించుకొని దానికి తగినట్లుగా ప్రణాళికలను సిద్ధంచేసుకోవాలన్నారు. అలాగే తల్లిదండ్రులు,పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు .నవ సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర చెరగని ముద్రగా ఉండాలని, దేశం యొక్క శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో భాగ స్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ప్రత్యేక కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి, పిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ డా కె. అమిత్ బిందాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా జె. రవీంద్రబాబు, డాఎం యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు








**ఖమ్మం సూర్య బ్యూరో** ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఈ.సి.ఈ. మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాదుకు దీటుగా తమ కళాశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పలు బహుళజాతి కంపెనీలైన ఇన్ఫోసిస్, ఐ.సి.టి. అకాడమీలతో యమ్.ఒ.యు. ఒప్పందాలను కుదుర్చుకొని ఆయా కంపెనీలతో విద్యార్థులు ప్లేస్మెంట్లు సాధించేందుకు అవసరమైన శిక్షణలు, అవగాహనా కార్యక్రమాలతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు గత సంవత్సరం ఇటువంటి విదానాల వల్ల రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్లు సాధించటం గర్వకారణం అన్నారు. తమ కళాశాలలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకులను ఏర్పాటు చేసి విద్యాబోధన గావిస్తునట్లు పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. దీనితో పాటు కళాశాలలో



మంచి స్నేహితులను ఎంచుకొని వారి సలహాలు, సూచనలతో పాటు సీనియర్ల తో సత్సంబందాలు కలిగి వారి సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. అదే విధంగా కళాశాలకు విధిగా హాజరవుతూ అధ్యాపకులు బోదించే అంశాలను నేర్చుకోవాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. తమ కళాశాలలో నూతన సాంకేతికతకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణం రూపొందించామని తెలిపారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షకు అనుగుణంగా వారి పిల్లలను తయారు చేసేందుకు యాజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా|| జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సమాజంలో చదువుతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్లేస్మెంట్స్ లక్ష్యంగా తమ కళాశాలలో బోధన జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా కార్యక్రమం సందర్భంగా ఇటీవల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన పలు క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా|| కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యస్. శ్రీనివాసరావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




# వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క







**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ : –** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శనివారం జమలాపురం ఆలయాన్ని ధర్శించుకొని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలోని విద్యుత్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన అనంతరం హెలీకాప్టర్లో ఎర్రుపాలెం మండలానికి చేరుకొన్నారు. పెద్ద గోపవరం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, డిసిసి అధ్యక్షులు వువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసారు. అక్కడి నుండి భారీ ర్యాలీతో జమలాపురం ఆలయానికి చేరుకొన్నారు. ఆలయ చైర్మన్ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి ఈవో. కె. జగన్ మోహన్ రావు అర్చకులు ఉప్పల విజయ దేవ శర్మ, రాజీవ్ శర్మ, మురళీమోహన్ శర్మలతో కలిసి ప్రధాన ద్వారం వద్ద పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజల అనంతరం పద్మావతీ అలివేలు అమ్మవార్లను దర్శించుకొనిమొక్కులు తీర్చుకొన్నారు దీప్యూటీ సీఎం బట్టీ. ఆలయ మహా మండపంలో సీఎంకు అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వాదం పలికి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసారు. మామునూరు పేట చెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తగిన సమయం లేనందున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తిరిగి హెలీప్యాడ్ వద్దకు చేరుకొని వాపర్లో హైదరాబాద్ కు పయనమయ్యారు. డిప్యూటీ సీఎం వెంట ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ ఐఏఎస్, ఓ ఎస్టి కృష్ణ భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్ రెడ్డి, తుళ్లూరి కోటేశ్వరరావు,సోరంశెట్టి కిషోర్, కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, జిల్లా యూత్ నాయకులు వేజెండ్ల సాయి, తల్లపరెడ్డి నాగిరెడ్డి, డాన్, వంశి, నవీన్ రెడ్డి మండల నాయకులుబొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు కృష్ణారావు,వాసిరెడ్డి అనిల్, వాసిరెడ్డి శివకుమారి, ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య,నన్నపనేని రామారావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మీడియా ఇన్చార్జ్ మల్లెల లక్ష్మణరావు,యన్నం పిచ్చిరెడ్డి,శీలం అక్కిరెడ్డి,శీలం వెంకటరామిరెడ్డి,గుడ్డేటి బాబురావు,దేవరకొండ రాజీవ్ గాంధీ, ఎస్.కె జాన్ బాషా, తల్లపురెడ్డి రత్నాల్ రెడ్డి ,శీలం ఉమామహేశ్వరి,వేమిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి నాయకులు దోమందల సామేలు,బుర్ర నారాయణ, బోస్, జానకి శివ, దాసరి మోక్షం,ఆటో శీను,లక్ష్మణ్, మిద్దె వెంకటేశ్వర్లు, దండమూడి రవి, తల్లపురెడ్డి రామిరెడ్డి, రాంబాబు,సర్పంచులు, ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్లు,అధికారులు, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, బట్టి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ స్పందన దంపతుల సేవలు మరువలేనివి



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాచలం జీవన్ హాస్పటల్ అధినేతలు డాక్టర్ స్పందన డాక్టర్ కృష్ణ ప్రసాద్ సేవలు మరువలేనివి అని భద్రాచలం లయన్స్ క్లబ్ సభ్యులు గాదే మాధవరెడ్డి అన్నారు. శనివారం భద్రాచలం ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ స్పందన డాక్టర్ కృష్ణ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామానికి చెందిన పండగ నాగేంద్రబాబు ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న క్రమంలో సెప్టెంబర్ 1న డెంగ్యూ జ్వరంతో చనిపోవడంతో భద్రాచలం 9 ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జేఏసీ ఆధ్వర్యంలో సంతాపసభ నిర్వహించి జీవన్ హాస్పటల్ అధినేత కృష్ణప్రసాద్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. మృతి చెందిన నాగేంద్రబాబు భార్య హలియా 5 నెలలు గర్భిణీ కావడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ కృష్ణప్రసాద్ ప్రసవించేంత వరకు తమ హాస్పటల్లో ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా మందులు పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని సేవలు ఉచితంగానే చేశారు. గురువారం హలియా హాస్పటల్లో ప్రసవించి ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా జేఏసీ, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఐదేళ్ళ వరకు పుట్టినబిడ్డ ఎటువంటి అనారోగ్యానికి గురైన వైద్య పరీక్షలు మందులు ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్లు జేఏసీగా ఏర్పాటు చేసుకొని సేవ మంచి కార్యక్రమాలు చేయడంతో ఆటోడ్రైవర్లను కమిటీ వారిని అభినందించారు. రానున్న రోజులలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తే తన సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి టౌన్ ఆటో యూనియన్ జేఏసీ కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేషనల్ కౌన్సిల్ సమావేశంలో టియన్‌జిఓ నాయకులు

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఆల్ ఇండియా కౌన్సిల్ సమావేశం కోలకతాలో జరిగిన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం తరుపున టియన్‌జిఓ అధ్యక్షులు అమరనేని రామారావు అద్వర్యములో పాల్గొనటం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ రద్దు, ఆదాయపన్నుపెంపు ఔట్ సోర్సింగ్ విధానం క్రమ బద్దికరణ చేయటం అంశములపై తీర్మానం చేయటం జరిగినది. ఇట్టి సదస్సులో టియన్‌జిఓ ప్రధాన కార్యదర్శి మారెం జగదీశ్వరరావుకి అఖిల భారత సమైక్య ఉపాధ్యక్షులుగా ఏకగ్రవంగా ఎన్నుకున్నందున టియన్‌జిఓ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశమునకు అధ్యక్షులు అమరనేని రామారావు, కేంద్ర సంఘ కార్యదర్శి జి.వీరబాబు, జాయింట్ సెక్రటరీ జి.ఉష, తాలూకా అధ్యక్షులు యం.విజయలక్ష్మి, డెక్క నరసింహారావు, జే.సోమయ్య, యం.ఉష, రాణి, కల్యాణి, శైలజ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన సభలలో ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి

– డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల





పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం నిర్వహిస్తున్న ప్రజాపాలన సభల వద్ద హాజరైయ్యే మహిళలకు, ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డు – పాత పాల్వంచ, 6 వార్డు – వడ్డుగూడెం, 10 వార్డు – బొల్లోరుగూడెం, 14 వార్డు – వికలాంగులకాలనీ, నెహ్రునగర్‌లలో ఏర్పాటు చేసిన సభలలో కొత్వాల పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇవ్వడానికి కృతనిశ్చయంతో ఉందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. మిగిలిన నాలుగు గ్యారంటీల ఏర్పాటుకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నదన్నారు. అంగన్వాడీ వాలంటీర్ల ద్వారా దరఖాస్తు ఫారంను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళిపంపిణి చేస్తున్నారన్నారు. లబ్ధిదారులు ఇంటి వద్దనే దరఖాస్తులో పొందుపర్చిన వివరాలను వ్రాసి, ప్రజాపాలన సభలో అధికారులకు అందజేసి రసీదు పొందాలన్నారు. అధికారులు సభా ప్రాంగణం వద్ద షామియానాలు, కుర్చీలు, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు తప్పనిసరిగా దరఖాస్తులు అందజేసి, అర్హులైనవారు లబ్ది పొందాలని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమీషనర్ స్వామి, డిఈ మురళి, ఏఈ రాజేష్, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఇరిగేషన్ ఏఈలు సరస్వతి, మంగు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్‌విఆర్‌కె.ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, భట్టు మురళి, మధు, వజ్జల రాము, చాంద్‌పాషా, రవూఫ్, భారత్, గోపి, వీరు, కఠారు చంద్రశేఖర్, ఖాజామియా, రెహ్మాన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘం మాట నిలబెట్టుకోవాలి

– ఎర్రజెండా విలువ కాపాడాలి

– సిఐటియు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 27న ఏడవ సారి జరిగిన ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా ఏర్పడిన ఏఐటీయూసీ కార్మిక సంఘానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. 1998లో గుర్తింపు ఎన్నికలు ప్రారంభంమైన నుండి ఏఐటీయూసీ సంఘం ఇది 4వ సారి గుర్తింపు రావడం, కార్మికులు మిమ్ములను విశ్వసించి గుర్తింపు నిచ్చారు. ఇప్పటివరకు మీరు కార్మికులకు ఇచ్చిన విలువైన వాగ్దానాలను పెడచెవిన పెట్టకుండా నెరవేర్చాలని కోరుతున్నాము. గతంలో కార్మికుల సమస్యలపై వ్యవహరించన తీరుపై ఒక కొత్తగా వచ్చిన ప్రాంతీయ సంఘం 11 యేళ్ళలో సింగరేణిని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసింది. కార్మికుల హక్కులను కార్మికులను బానిసత్వంలోనికి నెట్టివేయుటకు ప్రధాన కారణం మీ కార్మిక సంఘం యొక్క వైభల్యమే. అయినా గతాన్ని మరిచిపోయి 100 యేళ్ళ చరిత్ర కలిగిన ఏఐటీయూసీకి పట్టం కట్టారు. నేటికైనా మీరు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చాలని కోరుతూ, ఈ సింగరేణి ఎన్నికల్లో సిఐటియుకు 3710 ఓట్లు 9.91% తో 3వ స్థానంలో నిలిచింది. ఆర్‌జి -1, 2, 3, డివిజన్‌లలో మందమర్రి ఏరియాలో ఓట్ల శాతం పెరిగి సింగరేణి వ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచింది. కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను అనేక విధాలుగా ప్రలోభాలకు గురిచేసి ఓట్ల కొనుగోళ్లకు పెద్దఎత్తున పాల్పడ్డాయి. టిఆర్ఎస్ అనుబంధ సంఘమం ఏఐటియుసికి మద్దతి ఇవ్వడంతో పాటుగా డబ్బులు, మద్యము విచ్చలవిడిగా పంపిణీ చేశారు. నిజాయితీగా సీఐటీయూకి ఓట్లు వేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలుపుతూ, నైతిక విజయం సీఐటీయూదేన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుటలో వైఫల్యం చెందితే మరో పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు.

# పోడు సాగు దార్ల దరఖాస్తులను గ్రామసభల్లో ఆమోదించాలి

- కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి...
- ఆరు గ్యారెంటీ దరఖాస్తు ఫారంలో చేర్చాలి...
- టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ మీడియం బాబురావు



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాచలం పట్టణంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సున్నం గంగా అధ్యక్షతన జరిగిన సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం జరిగిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీ మీడియం బాబురావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వము 6 గ్యారంటీల పేరుతో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అధికారులు స్వీకరించే దరఖాస్తు ఫారంలో పోడు భూములకు పట్టాలు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కాలాన్ని చేర్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసైన్మెంట్ భూముల గత అనేక సంవత్సరాల నుండి సాగు చేస్తున్న ఆదివాసీలందరికీ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసే విధంగా నూతన ముఖ్యమంత్రి చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే భవిష్యత్తులో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.రవికుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరి నాగేశ్వరరావు, మడివి రమేష్, సోయం జోగారావు, పాయం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# బుర్రకథ కళాకారునికి ఘన నివాళి





**– ధర్మరాజు అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రముఖులు.**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – బుర్రకథ కళాకారుడు, సీనియర్ రిపోర్టర్ సుగుణారావు తండ్రి గోరింట్ల ధర్మరాజుకి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. సుజాతనగర్ మండలం, సింగభూపాలెంకు చెందిన గోరింట్ల ధర్మరాజు శుక్రవారం మరణించారు. శనివారం జరిగిన ఆయన అంతిమ యాత్రలో పాల్గొని, నివాళులు అర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి యస్కె.సాబీర్ పాషా, ప్రముఖ పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, యస్.సి.సెల్.రాష్ట్ర అధ్యక్షులు జినుగు బాల శౌరి, సింగరేణి ఏ. జి.ఎం. గొనె శ్రీకాంత్, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, భద్రాద్రి జిల్లా నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ కె.వెంకటేశ్వరరావు, తోటి నమస్తే తెలంగాణ రిపోర్టర్స్ బృందం, జిల్లా బి.యస్.ఐ. అధ్యక్షురాలు కమలారాని, హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా, ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు కె.హెచ్.ప్రసాద్, సభ్యులు రాయి లక్ష్మి, బన్ గీ సాహెబ్, ముత్యాల రాజేష్, బి.లక్ష్మి, శంకర్, బిక్కులాల్, ప్రముఖ గాయకులు వెంకటముత్యం, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు డి.వెంకటేశ్వరరావు, రవి, ఉపసర్పంచ్ పొదిల శ్రీను లు పాల్గొని, ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# న్యూయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**– శృతి మించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు**
**– జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు. ట్రాఫిక్ నకు అంతరాయం కలిగించే విధంగా సామాన్య ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవడం, తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని తెలిపారు. మరికొంతమంది ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.ప్రధానంగా ఈ వేడుకల సమయంలో యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. అలాగే వేగంగా వాహనాలు నడపడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే విధంగా వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని తెలిపారు.రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయన్నారు. అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని వివరించారు.పోలీసు వారు విధించే అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## సమాజాభివంలో విశ్రాంత ఉద్యోగులు భాగస్వాములు కావాలి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సమాజాభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఎంపిటీసీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వట్టికొండ మల్లికార్జున్ పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంవిటిసి కార్యాలయంలో రక్షణసూత్రాలపై తరగతులు చెప్పడుకు కుండా రక్షణలో ఎల పనిచేయాలని, రక్షణ సూత్రాలను తమ జీవితంలో అలవాటు చేసుకోవాలని చెప్పడమే కాకుండా ప్రమాద రహిత సింగరేణిని నెలకొల్పడంలో మల్లికార్జున్ ఇచ్చిన శిక్షణ మర్చిపోలేదని చెప్పారు.” సంస్థలో 41 సంవత్సరాల పాటు హెడ్ ఓవర్మెన్ గా విధులు నిర్వహిస్తూ సింగరేణి తల్లి ఒడిలో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఆయనకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాబీర్ పాషా, మిర్యాల రంగయ్య, బందెల నర్సయ్య, తోట సంతోష్ కుమార్, గసగెళ్ళ వీరస్వామి, పలిగంటి శ్రీనివాస్, మురాద్, ఎరువ రాంచందర్, సుధాకర్, ఎస్వోటు జీఎం కోటిరెడ్డి, ఎంబీటీసీ మేనేజర్ శాస్త్రి, చంద్రశేఖర్, ఎస్ఎస్ఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకల్లో హద్దులు మీరితే కేసులు తప్పవు

**–సీఐ శివప్రసాద్**



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్త సంవత్సర వేడుకలపై పోలీసులు ఆంక్షలు అమల్లోకి వచ్చాయని ఈ బయ్యారం సీఐ శివప్రసాద్ తెలిపారు. శనివారం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కోసం స్పెషల్ డ్రైవ్‌లతో పాటు, తనిఖీల కోసం ఏర్పాట్లు చేశామన్నారు. రోడ్లపై విచ్చలవిడిగా తిరిగే బైక్ రైడర్ల పైన ప్రత్యేక దృష్టి పెట్టామని తెలియజేశారు. మద్యం తాగి వాహనం నడిపితే కేసులతో పాటు, జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంతేకాదు న్యూ ఇయర్ వేడుకలను యూత్ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఇప్పటికే రెస్టారెంట్లు, హెూటల్స్‌లలో డీజేలకు పోలీసులు అనుమతి నిరాకరించామన్నారు. నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ జరుపుకునే సంబురాలలో ఇతరులని ఇబ్బంది పెట్టే విదంగా ఉండకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ప్రజాపాలన గ్రామసభలు, దరఖాస్తుల స్వీకరణ



సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని లక్ష్మీదేవిపల్లి, టూ ఇన్ క్లైన్, బేతంపూడి రైల్వే స్టేషన్ గ్రామపంచాయతీలలో శనివారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. లక్ష్మీదేవిపల్లిలో 319 దరఖాస్తులు 47 రేషన్ కార్డులు, టూ ఇంక్లైన్ పంచాయతీలో 251, రేషన్ కార్డులు 13, బేతంపూడి రైల్వే స్టేషన్ పంచాయతీలో 405 మొత్తం 975 దరఖాస్తులు, రేషన్ కార్డులు 60 దరఖాస్తు చేయడం జరిగింది. ఇట్టి ప్రజాపాలన గ్రామసభలలో సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్లు, టీం లీడర్లు, స్పెషల్ ఆఫీసర్ త్రినాథ్‌బాబు, ఎంపీడీవో తాసిల్దార్, ఎఈపిఆర్ టీం సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# “ఆరవవార్డ్”లో ప్రజాపాలన దరఖాస్తులుస్వీకరణ





**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమంలో భాగంగా శనివారము మున్సిపాలిటీ పరిధిలో గలఆరవ వార్డు నందు ప్రజా పరిపాలన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు దరఖాస్తులకు ప్రజల క్యూ కట్టారు. అధికారులు ముందుగా ఏర్పాట్లను వేరువేరుగా పురుషులకు మహిళలకు ఏర్పాటు చేశారు దరఖాస్తుదారులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండా ముందస్తుగానే టెంట్లు వేసి మంచినీటి సౌకర్యం కల్పించారు ఈ సందర్భంగా ఆరవ వార్డ్ కౌన్సిలర్ ప్రభాకర్ పాల్గొని ప్రజా పరిపాలన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట తీసుకున్న ఆరు గ్యారెంటీలు హామీలకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రశాంతంగా కొనసాగిందని తెలిపారు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6:00 వరకు దరఖాస్తు స్వీకరించారు అని తెలిపారు. ఆరవవార్డ్ లో దరఖాస్తుదారులకు ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారం అందించటం పూర్తి చేసే విధానం తెలపడంతో ప్రజలు తమ వివరాలను నింపి అవసరమైన పత్రాలు జిరాక్స్ ను సభలో సంబంధిత అధికారులకు అందజేశారు దరఖాస్తు తీసుకున్న స్థానిక అధికారులు రసీదులను దరఖాస్తు దారులకు అందజేసి రికార్డు పుస్తకంలో సంతకం తీసుకుంటున్నారని ప్రభాకర్ తెలిపారు కార్యాలయంలో100% శాతం మంది దరఖాస్తులుచేసుకునే విధంగా ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు అని తెలిపారు దరఖాస్తు ఫారాలు తీసుకున్న కుటుంబాలను ఏమైనా కారణాలతో హాజరు కాకపోతే ఆరో తేదీ లోపు సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వవచ్చునని ఆయన తెలిపారు ఎక్కువమంది గృహజ్యోతి మహాలక్ష్మి రైతు భరోసా చేయూత ఇందిర ఇండ్ల కోసం మహిళ లు కోసం దరఖాస్తు చేశారని ఆయన తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు . ఆఫీసులో అంగన్వాడి సూపర్వైజర్లు ఉపాధ్యాయులు మునిసిపల్ సిబ్బంది పాల్గొని దరఖాస్తులు నింపటం పూర్తి చేసిన దరఖాస్తులను తీసుకోవడం రసీదులు ఇవ్వడం తదితర విధులు నిర్వహించారని తెలిపారు. హెల్త్ క్యాంప్ కూడా ఏర్పాటు చేశారని తెలిపారు ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కరుణాకర్ రెడ్డి.ఏఓ పవన్. అంగన్వాడిటీచర్లు. శ్రీదేవి. గ్రామదీపిక వివిధ హోదాలో ఉన్న అధికారులు వార్డు ప్రజలు రామస్వామి. మేడా ప్రసాద్. డేవిడ్ రాజు.సయ్యద్ అతావుల్లా. హసీనా . బాదుల్లా.వెంకటేశ్వరరావు. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# దుబ్బతండా గ్రామ సభను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్..

## -అర్జీదారులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 30)మండలం దుబ్బతండాలో శనివారం జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గ్రామసభను జిల్లా అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ అకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామసభ తీరుతెన్నులను పరిశీలించారు.దుబ్బతండా గ్రామసభలో అధికారులు రెండు కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తుండపై అభినందించారు.దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేయాలని స్ధానిక అధికారులకు సూచించారు. క్యూలైన్ ఎక్కువ ఉంటే దరఖాస్తుదారులు కూర్చోవటానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండలంలో ప్రజాపాలన గ్రామసభలలో దరఖాస్తుల స్వీకరణ జోరుగా సాగుతుంది. గ్రామసభలకు గ్రామస్తులు హాజరై దరఖాస్తులు అందజేస్తున్నారు. శనివారం సింగరేణి మండలంలో చీమలపాడు, నానునగర్తండా,గుట్టకిందిగుంపు, భాగ్యనగర్తండా, దుబ్బతండా, రేగులగూడెం గ్రామపంచాయతీలలో అధికారులు గ్రామసభలను నిర్వహించి దరఖాస్తులను తీసుకోని రశీదులను అందజేశారు.తహసీల్ధార్ వంకాయల సురేష్కుమార్, స్పెషల్ ఆఫీసర్



అజయ్కుమార్,ఎంపీడీవో చంద్రశేఖర్ మండలంలో గ్రామసభలు నిర్వహించారు.ఈ దరఖాస్తుల స్వీరకరణ సభలలో ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్,జడ్పీటీసీ వాంకుడోత్ జగన్,సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,సర్పంచ్లు మాలోత్కిషోర్, మాలోత్ రాంజీ,ఎట్టి రజినిరామారావు, ఇస్లావత్ సుజాతబన్సీలాల్, బానోత్ భద్రి, ఈసం అరుణభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను సమర్ధవంతంగా నిర్వహించాలి

## -ఖమ్మం జడ్పీ సీఈవో అప్పారావు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

ప్రజాపాలన నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని జడ్పీ సీఈవో వి.వి. అప్పారావు సూచించారు. మండలంలోని చిరునోములు, చొప్పకట్లపాలెం, గోవిందాపురం(ఎల్) గ్రామాల్లో శనివారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. దరఖాస్తులను నింపే విదానాన్ని పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, ఆర్ ఐ లక్ష్మణ్, సర్పంచ్ లు ములకారపు రవి, ఎర్రంశెట్టి సుబ్బారావు,



కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక

**మధిర: సూర్య (మేజర్ న్యూస్)**





మధిర డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శనివారం శ్రీనిధి స్కూల్, మధిర నందు ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో డివిజన్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ నూతన కమిటీ కి అధ్యక్షులుగా బి. అంజన బాబు( శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్) కార్యదర్శిగా బి. సూర్యనారాయణ(శ్రీ భాస్కర స్కూల్, మీనవోలు) ట్రెజరర్ గా కాంతాల. శ్రీనివాసరావు ( శ్రీ సాయి గీత స్కూల్, మర్లపాడు) ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ అధ్యక్షుడు కాంతారావు, కార్యదర్శి వెంకటేశ్వరావు (సత్తుపల్లి) మరియు డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ హాజరయ్యారు.

# కోటపాడులో ప్రజాపాలన కార్యక్రమం



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 30 రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం మూడవరోజు అధికారులు గ్రామస్తుల నుండి దరఖాస్తులను స్వీకరించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో 6 గ్యారంటీలకు సంబంధించి లబ్ధిదారులు దరఖాస్తులను గ్రామస్తులు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాలలో దరఖాస్తులను నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమణ సుధాకర్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటేముక్కల నాగేశ్వరరావు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమా, కామని సామ్యూల్, పగిళ్ల కృష్ణ, టి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కోయచలకలో ప్రజా పాలన కార్యక్రమం

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 30 రఘునాథ పాలెం మండలం కోయ చలక గ్రామ సభలో మండల తహసిల్దార్ లూధర్ విల్సన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను సభ్యులు అందరూ వచ్చి అర్హత కలిగిన పథకాలను గుర్తించి గ్రామ సభలో అందిం చడం జరిగింది ఈ పథకాల గురించి తెలియని వాళ్ళకి సలహాలు సూచనలు గ్రామ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, మాదంశెట్టి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, మాదంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, చెరుకూరి ముత్తయ్య, అమరం వెంకటేశ్వరరావు, మాదాసు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్మిట్ ఇస్తారా...లేక ఆత్మహత్య చేసుకోమంటారా...

**-చెరుకు సరఫరా చేయటానికి అడ్డంగా మారుతున్న వైనం**
**-చెరుకు నరికే పనులను అడ్డుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం**
**-చెరుకు తోట వద్ద రైతు శ్రీనివాసరావు నిరసన**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక షుగర్ ఫ్యాక్టరీ చెరుకు సరఫరా చేసేందుకు ఓ రైతు కు పర్మిట్ ఇవ్వకపోవటం తో చెరుకు రైతు శనివారం ఫ్యాక్టరీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. యాజమాన్యం వెంటనే అనుమతి ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని రైతు చెరుకు తోటలో పడుకుని నిరసన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన చిన్న కారు రైతు ఎర్రబోయిన శ్రీనివాసరావు తనకున్న ఎకరం పొలంలో చెరుకు సాగు చేశాడు. కాగా పక్కన రైతులు నాట్లు సీజన్ కావటంతో నాట్లు వేసేందుకు దుక్కులు దున్ని సిద్ధమవుతున్నారు. దీని వలన సదరు రైతు చెరుకు ను సరఫరా చేసేందుకు ఈ పొలం నుంచే వెళ్లాలి. మరో దారి లేకపోవటంతో రైతు ఆందోళన చెంది యాజమాన్యం దగ్గరకు వెళ్లి తమ పరిస్థితిని వివరించారు. పక్క రైతు నాట్లు వేస్తే తాను ఎకరం చేరుకున్న పొలంలోనే వదిలేయాల్సిందేనని చెప్పడంతో దరఖాస్తు పెట్టమన్నారు. రైతు ఆ మేరకు అర్జీ చేయడంతో యాజమాన్యం చెరుకును క్రసింగ్ తీసుకునేందుకు అనుమతించారు. దీంతో సదర రైతులు అధిక కూలి రేట్లు పెట్టి కూలీలను తీసుకొని వచ్చి... శనివారం చెరుకు నరికివేత ను ప్రారంభించారు. విషయం తెలుసుకొని స్థానిక ఫ్యాక్టరీ అధికారులు వచ్చి కటింగును ఆపేశారు.

# ముదిగొండ మండల ప్రెస్ క్లబ్ అద్వర్యంలో ఆర్థిక చేయూతలి



**ముదిగొండ సూర్యమేజర్ న్యూస్:ు**

ముదిగొండ మండలం ముదిగొండ ఆంధ్రప్రభ విలేకరి ఉప్పు కోటేశ్వరరావు ఇటీవలే అనారోగ్యానికి గురైన కారణంగా వారికి ముదిగొండ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పరామర్శించి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా కందిమల్ల వీరస్వామి (సాక్షి) ప్రధానకార్యదర్శిగా ఆవుల రామారావు (నవతెలంగాణ), ఉపాధ్యక్షులుగా రాయబారపు నాగబాబు(ప్రజాపక్షం), గొల్లపల్లి అప్పారావు(జనంసాక్షి), భూక్య నాగబిక్షం (నీలగిరివార్త), నూకల వెంకటరవ ంణ (వి6వెలుగు), గోగుల వెంకటకృష్ణ(వార్త),మేడా ఎల్లయ్య(మెట్రో), పుచ్చకాయల అచ్యుతరావు( ఆంధ్రజ్యోతి) డి.సురేష్, జి నరేష్( వార్త మిర్రర్),డి లక్ష్మణ్,జి వెంకట్,ఎన్ సైదులు,కె క్రాంతి( సూర్య ),వనం కృష్ణకాంత్ ,కందుకూరి రాకేష్,వి5 వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక, సామాజిక అసమానతలు పెరుగుదల దేశ

**-అభివృద్ధికి విఘాతం, -అమరజీవి కిన్నెర రాఘవులు 18 వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

పెరుగుతున్న ఆర్థిక సామాజిక అసమానతలు దేశ అభివృద్ధికి విఘాతం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధి గండగలపాడులో అమరజీవి కిన్నెర రాఘవులు 18 వర్ధంతి సందర భ్ంగా సిపిఎం గ్రామ శాఖ ఆధ్వ ర్యంలో రాఘవులు స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గుమ్మా నరిసింహరావు అధ్యక్షతన జరిగిన సభలో రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం పోరాడిన చరిత్ర కిన్నెర రాఘవులు ది అన్నారు. సరళీకరణ విధానాలు మూలం గా ఆర్థిక సామాజిక అంతరాలు పెరిగాయి అని సంపద కేంద్రీకృతమై శ్రమజీవులు కనీస సౌకర్యాలు పొందలేని పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు ప్రపంచీకరణ ప్రవైటీకరణ యుగం లో ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి వైదొలగి మరో వైపు ప్రభుత్వం ప్రజలను బ్రతికించే ప్రయత్నం చేస్తున్నట్లు భ్రమ కల్పించే ప్రచారం జరుగుతోంది అని ప్రపంచీ కరణ ప్రవైటీకరణ విధానాలు తిరస్క రించి ప్రత్యామ్నాయ విధానాలు అమలు కోసం పోరాటాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు తొలిత రాఘవులు స్మారక స్థూపం వద్ద చిత్ర పటానికి దేవయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు, సిపిఎం జెండా కిన్నెర మోతీ ఎగురవేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, ఇమ్మడి వీరభద్రం,పల్లెబోయిన కృష్ణ కామినేని రవి,చిత్తూరు మురళి , శ్రీనివాస్, తిరుపతిరావు,గొడ్ల లక్ష్మయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# "ఉన్నత విద్య" విలువలు" రావాలంటే ఉపాధ్యాయుల వల్లే సాధ్యం

**- ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**

సమాజం ఉన్నత విద్య ఉన్నత విలువలు రావాలంటే ఉపాధ్యాయుల వల్లే సాధ్యం అవుతుంది అని వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్అన్నారు ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మన మండలం లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి అని 10 పాయింట్స్ ఎక్కువ సాధన కు క్రృషి చేయాలని తెలిపారు ఈ ప్రభుత్వం మీదేనని ( స్కావెంజర్లను) పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి తో చర్చిస్తామన్నారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వైరా మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, శీలం నర్సిరెడ్డి టి యస్ యు టి యఫ్ వైరా మండల అధ్యక్షుడు బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి సుధాకర్, కోశాధికారి జి రామక్రిష్ణ, కార్యవర్గ సభ్యులు భారతి, సరస్వతి , సుశీల, జరీనా, భాస్కర్, నరేష్, చైతన్య భారతి, సైదులు, సర్వర్ బాబు హనుమంతరావు, అఫ్జల్ మియా, సునిత,వేణు, చల్లా క్రిష్ణా రావు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి ..

**-ఘణంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..**




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల కేంద్రంలో స్థానిక జేవియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 54వ దినోత్సవం ఉత్సవాలు గాదె వరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్, పాల్గొని స్వసంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ముద్రించ బడ్డ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్రం లో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని అప్పటినుండి ఇప్పటివరకు గత 54 ఏళ్లుగా దేశ విద్యారంగ పరిరక్షణకు విద్యార్థుల హక్కుల కొరకు ఈ దేశంలోని ప్రజాస్వామిక శక్తులకు చేయూతనివ్వడానికి నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు అలాగే దేశంలో ఉన్నటువంటి విద్యార్థులను ఏకం చేసి విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడాన్ని ఎస్ఎఫ్ఐ తన భుజస్కందాల మీద వేసుకుందని అన్నారు దానికి అనుగుణంగానే దేశంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్ఎఫ్ఐ తన గళాన్ని కలాన్ని ఎప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వాల మీద గళం ఎత్తుతుందని అన్నారు అదేవిధంగా దేశానికి స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లు అయిన కనీసం తిండి లేని కూడు గుడ్డకు కరువైన పేదలు ఓవైపునుంటే కోట్లాది కోట్లు పెంటజమైనట్టు పెట్టుబడుదారులకు సంపద రోజురోజుకు పెరుగుతుందని ఇంత అసమానతలు ఉండడం స్వతంత్ర ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా లేదని అన్నారు అందుకే ఈ దేశంలో సమానత్వాన్ని సాధించడం కొరకే ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని అన్నారు సమ సమాజ నిర్మాణానికి ఈ దేశ స్వతంత్రానికై లౌకిక దేశంగా ఏర్పడడానికి తమ ప్రాణాలు నడిపించి విద్యార్థి ఉద్యమాన్ని నడిపిన అమరవీరులను తలుచుకొని నేటి తరం యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు వాళ్ళ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: తిరుమల పాలెం మండల కార్యదర్శి వరుణ్ కుమార్, సతీష్, జిల్లా కమిటీ సభ్యుడు చాపల వెంకటేష్ హర్షద్, సాయి భగవాన్, శరత్ ,బాబి ,ప్రేమ్ కుమార్, వెంకటేష్ ,మనోజ్ సాయి రోహిత్ , మౌనిక ,కళ్యాణి, శిరీష, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి వాలీబాల్ పోటీలు:



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని రాయమాదారం గ్రామంలో శనివారం మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రెండు రోజులపాటు కొనసాగుతాయి. ఈ వాలీబాల్ పోటీలకు మొదటి రోజుగ్రామ సర్పంచ్ ముక్తి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ గుగులోత్ లచ్చిరా%శీ% ప్రారంభించారు. క్రీడలు సమైక్యతకు, శారీరక, మానసిక ఉల్లాసాన్ని దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి శ్రీను, నన్నే ఖాన్, ఇమ్మడి భద్రం, షేక్ జాన్, పాల్గొన్నారు.

# అధికారుల పనితీరును పరిశీలించిన కలెక్టర్





టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని ప్రగళ్లపాడు గ్రామపంచాయతీలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రజాపాలన గ్రామసభను జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి కౌంటర్ వద్దకు వెళ్లి లబ్ధిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. దరఖాస్తులు నింపే ప్రక్రియ కౌంటర్ అధికారుల పనితీరును పరిశీలించారు. దరఖాస్తు ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇచ్చినవి మాత్రమే తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా జిరాక్ తీస్తే జిరాక్స్ సెంటర్‌లపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై, తాసిల్దార్‌కు ఆదేశించారు. కౌంటర్లో ఉన్న సిబ్బంది ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా నింపే విధంగా చూడాలని సూచించారు. మండలంలో కార్యక్రమం ఎలాంటి అవరోధాలు లేకుండా సాఫీగా సాగుతుందని స్థానిక ఎంపీడీవో వీరబాబు కలెక్టర్ కు వివరించారు. అధికారులు చేసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత, జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్, కొత్తగూడెం ఆర్డీవో శిరీష, నియోజక ప్రత్యేక అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, తాసిల్దార్ కృష్ణ వేణి, ఎంపిడివో వీరబాబు, మండల సెర్పు ఏ.పి.ఎం రవికుమార్ ,పంచాయితి సర్పంచ్ రమాదేవి, సెక్రెటరీ లక్ష్మీ నారాయణ, మండల అధికారులు ప్రజాపాలన పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గుల పంపిణీ



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని మందఎరుకలపాడు గ్రామపంచాయతీ పరిధిలో క్లబ్బు అధ్యక్షులు, చేపూరి బ్రహ్మచారి ఆధ్వర్యంలో 40 కుటుంబాల పేద గిరిజనులకు 8000 విలువగల రగ్గులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు లయన్ పరిటాల చంద్రశేఖరరావు రంగులను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ లయన్ ఆరుద్ర సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలో నివసించే పేద ప్రజలు చలికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలన్నారు. చిన్న పిల్లలను బడికి పంపించాలని అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. సమాజంలో, విద్యార్థులకు, యువకులకు, మహిళలకు, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి, క్లబ్బు సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్‌చైర్పర్సన్ లయన్ చాట్ల శ్రీనివాసరావు, సెక్రటరీ మాడిశెట్టి రాజమనోహర్, పోట్రూ సతీష్, అక్రమ్ హాలీ , సర్పంచ్ కల్తి రమేష్, గిరిజన నాయకులు సోయం సత్యనారాయణ, ఆర్ఎం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొత్తికోయ కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ



ముల్కలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని కొమరం భీమ్‌నగర్‌లోని గొత్తికోయ కుటుంబాలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకం ఆర్థిక సాయంతో, చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ వెంకటేశ్వరావు, పాల్వంచ సర్కిల్ ఇన్సపెక్టర్ వినయ్ చేతుల మీదుగా రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాస రెడ్డి ద్వారా ఈ ప్రాంతంలోని గొత్తికోయ కుటుంబాల అవసరాలను తెలుసుకొని జనజీవనానికి దూరంగా అడవి మధ్యలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నటువంటి గొత్తి కోయ కుటుంబాలకు సీఐ వినయ్ చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. వీరి అవసరాల దృశ్య ఇంకా ఏదైనా అవకాశం ఉంటే సాయం చేస్తామని తెలియజేశారు. సర్కిల్ ఇన్సపెక్టర్ వినయ్ మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేస్తున్న చేతన ఫౌండేషన్‌ను అభినందించారు. గొత్తి కోయ పిల్లలకు చదువుకోవడానికి కావలసిన స్టేషనరీని కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ఎస్ఐ రాజమౌళి, పాల్వంచ ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



## మూడవరోజు 64 పంచాయితీలు, 23 వార్డుల్లో ప్రజాపాలన

**– 33558 దరఖాస్తుల స్వీకరణ**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



ప్రజాపాలన మూడవ రోజు 64 గ్రామ పంచాయతీల్లోను, 23 మున్సిపల్ వార్డులలో నిర్వహించి 41124 గృహాల లబ్దిదారుల నుండి 33558 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల శనివారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తున్నదని చెప్పారు. ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు. గ్రామసభలు సజావుగా, సక్రమంగా నిర్వహించుటకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారుల ద్వారా పర్యవేక్షణ చేపిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన ప్రారంభమైన ప్రజాపాలన 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీలలో జరుగుతున్నట్లు చెప్పారు. 31, జనవరి 1 ప్రభుత్వ సెలవులు అనంతరం 2వ తేదీన గ్రామసభలకు రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ ద్వారా అర్హులైన పేదలకు ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామసభల్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు బాధ్యతగా రసీదు అందజేయడంతో పాటు ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సెలవుల తదుపరి జనవరి 2వ తేదీన గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.

## నాగారం ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – అభయ హస్తం ఆరు గ్యారెంటీలు అయిన మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలు అందరూ గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు కోరారు. ఈరోజు పాల్వంచ మండలంలోని నాగారం కాలనీ గ్రామపంచాయతీలో జరుగుతున్న "ప్రజా పాలన" గ్రామసభలో పాల్గొని మాట్లాడటం జరిగింది. అనంతరం దరఖాస్తులు తీసుకునే కౌంటర్ వద్ద పరిశీలించారు. అందరికీ దరఖాస్తు ఉచితంగా ఇవ్వాలని, దరఖాస్తు సక్రమంగా నింపలేని వారి దరఖాస్తులు సరిచేసి, అందరి వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించి అందరికీ లబ్ది చేకూరేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి అప్పారావు, ఏపీఓ పోరండ్ల రంగా, సర్పంచ్ విజయలక్ష్మి, కార్యదర్శి సతీష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నీలావతి తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది యుటిఎఫ్ నే



– భద్రాద్రి జిల్లా పరిశీలకులు షేక్ మీరా హుస్సేన్

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వ పాఠశాలల్లో, ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీయస్ యుటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని యుటియఫ్ భద్రాద్రి జిల్లా పరిశీలకులు, మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్ అన్నారు. శనివారం పినపాక మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ స్కూల్ ఐలాపురంలో టీయస్ యుటీఎఫ్ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల,ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ నిరంతర పోరాటం చేస్తుందని, విద్యా రంగంలో ఉన్న సమస్యలన్నింటినీ నూతన ప్రజా ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు, ఖాళీల భర్తీకి సత్వరమే చర్యలు తీసుకోవాలని, పెండింగులో ఉన్న మూడు డీఏ లను విడుదల చేయాలని, కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో నాణ్యమైన విద్య కోసం సరిపడ నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, కేర్ టేకర్స్ ను నియమించాలన్నారు. విద్యార్థులకు కాస్మోటిక్స్ ఛార్జీలు చెల్లించాలని, పెండింగ్ డైట్ చార్జెస్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో సత్వరమే స్కావెంజర్స్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఓట్ పత్రిక జిల్లా కన్వీనర్ కారం సీతా రామయ్య పాల్గొన్నారు.

**– యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**

టీయస్ యుటిఎఫ్ పినపాక మండల నూతన కమిటీ అధ్యక్షులుగా కిరణ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ రావు కోశాధకారిగా కాంతారావు, ఉపాధ్యక్షులుగా బాబూరావు, ప్రిశిల్ల సుందరి, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ మండల కన్వీనర్ గా శంకర్ రావు తో పాటుగా కార్యదర్శులను ఏకగ్రవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ స్కూల్ ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులుగా ధనలక్ష్మి, యస్కే.యాకూబ్బీ, లలిత,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**– కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి దోచుకున్నారు.**

**– గత ప్రభుత్వ అవినీతిని ఆధారాలతో బయటపెడతాం.**

**– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**







పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – మిగులు బడ్జెట్ తో ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం పిరపాక నియోజకవర్గం పర్యటన లో భాగంగా మణుగూరు మండలంలోని భద్రాద్రి పవర్ ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరిశీలించారు. మొట్టమొదటి సారిగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్ ప్లాంట్ పరిశీలించడానికి వచ్చినందుకు జిల్లా ఎస్పీ వినీత్ మర్యాదపూర్వకంగా జిల్లా పోలీస్ అధికారులతో కలిసి గౌరవ వందనం చేశారు. అనంతరం భద్రాద్రి పవర్ ప్లాంట్ అధికారులు డిప్యూటీ సీఎం భట్టికి ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందజేశారు. అనంతరం డిప్యూటీ సీఎం అధికారులతో కలిసి ప్లాంట్ మొత్తాన్ని పరిశీలించారు. ప్లాంట్ స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్మికులతో మాట్లాడి కష్ట సుఖాలు తెలుసుకున్నారు. అనంతరం పవర్ ప్లాంట్ సీఈ బిచ్చన్న, ప్లాంట్ అధికారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో భట్టి మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రుపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి దోచుకుందన్నారు . 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పవర్ సెక్టర్ లో 81,516 కోట్ల రూపాయలు అప్పులు చేసిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని పేద రాష్ట్రంగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంకు 1,10,358 కోట్ల రూపాయల అప్పు ఉందన్నారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని చెప్పి రాబోయే తరాన్ని తాకట్టు పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని త్వరలోనే బయటపెడతామన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, బిటిపిఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 92,979 కేసులు పరిష్కారం



**– జిల్లా సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జాతీయ లోకాదాలత్‌లో శనివారం జరిగిన పెండింగ్ కేసులు 11,611లకు రు.1,00,26,563/- పెండింగ్ కేసుల అవార్డు అమౌంట్, నష్టపరిహారం రు.2,04,73,651/- మరియు ఈ-చాలాన్లు, బి. ఎస్. ఎన్. ఎల్. కేసులు 81,356 కు రు.1,04,47,088/- లు అవార్డు అయినవి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి తెలిపారు.

## దరఖాస్తు ఫారాలను అధికారులే అందిస్తారు

**– ఏడిఏ తాతారావు**



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాల దరఖాస్తు ఫారాలను అధికారులు అందిస్తారని ఏడిఏ తాతారావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రాం ప్రసాద్ అన్నారు. ప్రజా పాలన మూడో రోజు శనివారం మండలంలో జానంపేట, ఈ.బయ్యారం, తొగ్గుడెం గ్రామపంచాయతీలలో కొనసాగింది. గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని స్థానిక తాసిల్దార్ వీర భద్ర ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చిన ప్రజలతో వారు మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలు బయట కొనుగోలు చేయద్దన్నారు. ప్రతీ ఒక్కరికీ దరఖాస్తు ఫారాలను అధికారులు అందిస్తారని తెలిపారు. డిసెంబర్ 31, జనవరి 1 సెలవు రోజుల్లో తప్ప జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్,టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు. ట్రాఫిక్ నకు అంతరాయం కలిగించే విధంగా సామాన్య ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ ఏమోల్యమైన ప్రాణాలను కోల్పోవడం,తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని కావున జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు పాటించాలని సూచించారు.

# విద్యుత్ ఉద్యోగులందరికీ జిపిఎఫ్ అమలు చేయాలి



**– 1535 యూనియన్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టికీ వినతి**

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యుత్ ఉద్యోగులందరికీ జీపీఎఫ్ అమలు చేయాలని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కార్మిక సంఘం–1535 నాయకులు కోరారు. మణుగూరులోని బి.టి.పి. ఎస్ కర్మాగార సందర్శనకు శనివారం వచ్చిన భట్టి ని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఏ వజీర్, ప్రధాన కార్యదర్శి డి. రాధాకృష్ణ, జన్కో అధ్యక్షులు పి.రాము తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. జీ.వో నెంబర్ –119 అనుసరించి కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. జీవో నెంబర్– 6 ను రద్దుచేసి సెకండ్ డిపెండెంట్ జాబ్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. కేటీపీఎస్ పాత ప్లాంట్ నుంచి బి టి పి ఎస్, వై టి పి ఎస్ కు పంపించిన కార్మికులను తిరిగి కే.టీ.పీ.ఎస్ ఐదు, ఆరు, ఏడోదశ లకు బదిలీ చేయాలని కోరారు. కూల్చివేసిన కేటీపీఎస్ పాత ప్లాంట్ స్థానంలో నూతనంగా మరో విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని సూచించారు. కొత్తగా నిర్మితమైన బిటిపిఎస్, వైటీపీఎస్, పులిచింతల కర్మాగారాల్లో శాంక్షన్డు పోస్టు మంజూరు చేయాలని కోరారు. 2013 సంవత్సరంలో జాయిన్ అయినా కార్మికులకు ఇప్పటివరకు పదోన్నతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్లకు ప్రస్తుతం ఇస్తున్న స్టాండర్డ్ రూల్స్ రద్దుచేసి ఎపిఎస్ఈబి రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బిటీపిఎస్ రీజన్ అధ్యక్షులు వి.ప్రసాద్ ప్రధాన కార్యదర్శి రామచందర్ రాష్ట్ర నాయకులు ఎం.శ్రీధర్, అంబాల శ్రీను, అయిత వెంకటేశ్వర్లు, సిద్దుల హుస్సేన్, తుంపూరి అనిల్, చిక్కా వెంకటరమణ, శ్రీహరి, తోట గోపి, రవిచంద్ర, వీరబాబు, మహిళా నాయకురాలు సునీత, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## విందులు, వినోదాలకు దూరంగా ఉండాలి



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – నూతన సంవత్సర వేడుకల పేరిట జరుపుకునే విందులు, వినోదాలకు, మందు, చిందులకు యువత దూరంగా ఉండాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కోయరంగాపురం గ్రామంలో కుంజ అర్జున్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాల్వంచ డివిజన్ కమిటీ సమావేశంలో బుచ్చిరాజు పాల్గొని మాట్లాడారు. యువతి యువకులు నూతన సంవత్సర వేడుకల పేరిటా మందు తాగుతూ, విందులు చేసుకుంటూ, వినోదంలో చిందులు వేస్తున్నారు. ఆ ఒక్క రోజే ఆనందం దొరికింది అనే విధంగా వేడుకలు చేసుకుంటూ వాహనాలను వేగంగా నడిపి తమ నిండైన ప్రాణాలను తీసుకుంటూ తమ తల్లి తండ్రులు కన్న కలల్ని వ్యర్థం చేస్తున్నారని అన్నారు. అలా కాకుండా ఈ సంవత్సరం సామ్రాజ్య వాద సంస్కృతికి దగ్గరపడకుండా శ్రమ తత్వాన్ని అలవర్చుకొని నాణ్యమైన విద్య కై ఉద్యోగ ఉపాధి అవకాశాలకై నిండైన భవిష్యత్తుకై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్స రామకృష్ణ, ఒరుగంటి శ్రీను, బాడిశ లక్ష్మణరావు, కంగల గోవిందరావు, గొంది లక్ష్మణరావు, కాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో చెప్పేది ఒకటి.ప్రభుత్వం చేసేది ఒకటి.. కామవరపు విజయమారుతిశర్మ

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )ఎన్నికల ప్రచారంలో హామీలను స్పష్టత లేకుండా ప్రజలకు తెలిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలను గందరగోళం లో ప్రభుత్వం పడేస్తుందని వేదపండితులు, దైవజ్ఞ, బ్రహ్మశ్రీ కామవరపు విజయమారుతి శర్మ ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన సూర్య తో మాట్లాడుతూ ఎన్నికల ప్రచార హామీలలో ఆరు గ్యారంటిలకు తెల్లరేషన్ కార్డు ఊసే లేదని ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సంక్షేమ పథకాలకు తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలనే నిబంధనలు పెట్టి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇళ్లు,పెన్షన్లు, మొదలగు సంక్షేమ పథకాలు లేక ఇప్పటివరకు ప్రజలు పలు ఇబ్బందులను ఎదురుకుంటున్నారని అన్నారు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పథకాలపై స్పష్టత ఇవ్వాలని ఈ క్రమంలోనే ప్రస్తుతం రేషన్ కార్డు లేని వారికి పథకాలు అమలలో బా గస్వమ్యం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరేరు



## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్**

నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్,టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు. ట్రాఫిక్ నకు అంతరాయం కలిగించే విధంగా సామాన్య ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ ఏమోల్యమైన ప్రాణాలను కోల్పోవడం,తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని కావున జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు పాటించాలని సూచించారు.

# దరఖాస్తు ఫారాలను అధికారులే అందిస్తారు

**– ఏడిఏ తాతారావు**

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాల దరఖాస్తు ఫారాలను అధికారులు అందిస్తారని ఏడిఏ తాతారావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రాం ప్రసాద్ అన్నారు. ప్రజా పాలన మూడో రోజు శనివారం మండలంలో జానంపేట, ఈ.బయ్యారం, తొగ్గుడెం గ్రామపంచాయతీలలో కొనసాగింది. గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని స్థానిక తాసిల్దార్ వీర భద్ర ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చిన ప్రజలతో వారు మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలు బయట కొనుగోలు చేయద్దన్నారు. ప్రతీ ఒక్కరికీ దరఖాస్తు ఫారాలను అధికారులు అందిస్తారని తెలిపారు. డిసెంబర్ 31, జనవరి 1 సెలవు రోజుల్లో తప్ప జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు.

# ఉపకార వేతనాల దరఖాస్తుకు గడువు పెంపు

–




**మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ కుఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని జనవరి 31 వరకుపొడిగించడం జరిగిందని జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు గడువు తేదీ ఈ నెల 31వ తేదీతో ముగుస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా నేటివరకు సుమారు 5 లక్షల విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కు ఆన్లైన్ చేసుకోలేదని, దీని కారణంగా లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతారని భావించి ప్రభుత్వం గడువు తేదీని పొడిగించిందన్నారు.

# కత్తిపీట తో అత్తపై కోడలు దాడి..

**– తీవ్రగాయాలు కాగా ఖమ్మం ఆసుపత్రికి తరలింపు**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్ )అత్తపై కోడలు కత్తిపీటతో దాడి చేయగా తీవ్ర గాయాలైన ఘటన శనివారం ఇల్లందులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని 2వ వార్డు ఇల్లందులపాడుకు చెందిన అత్త శివారపు లలిత, కోడలు శివారపు మౌనికల మధ్య ఘర్షణ జరగడంతో ఆవేశపరురాలైన కోడలు దాడి జరిగినట్లు స్థానికులు తెలిపారు. దీంతో కోడలు మౌనిక ఇంట్లో ఉన్న కత్తిపీటతో అత్త తలపై తీవ్రంగా దాడి చేసినట్లు పేర్కొన్నారు. హుటాహుటిన క్షతగాత్రురాలును ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రధమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రధాన వైద్యశాలకు తరలించారు.